www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 1 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక :65 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## జియో యూజర్లకు గుడ్ న్యూస్..

జియో తమ యూజర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. జియో, గూగుల్ భాగస్వా మ్యంతో ఉచితంగా 18 నెలల పాటు రూ.35వేలు విలువ చేసే గూగుల్ ఏఐ ప్రో సేవలను అందించనుంది. ఈ ప్లాన్ లో జెమిని 2.5 ప్రో, ఇమేజ్ వీడియో క్రియేషన్ టూల్స్, నోట్ బుక్ ఎల్ఎం మరియు 2టీబీ క్లౌడ్ స్టోరేజ్ లభించను న్నాయి. అయితే ఈ ఆఫర్ లో కొన్ని కండిషన్స్ కూడా ఉన్నాయి. మొదట ఈ ప్లాన్ కేవలం 18 నుండి 25ఏళ్ల మధ్య గల జియో 5జీ యూజర్లకు అందించనున్నారు. తరవాత దీనిని విస్తరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారతీలు అందరికీ ఏఐ సేవలను అందించడమే లక్ష్యంగా దీనిని తీసుకువచ్చినట్టు జియో, గూగుల్ ప్రకటించాయి. ఇదిలా ఉంటే దేశంలో ఇతర నెట్ వర్క్ ల కంటే జియో యూజర్లే ఎక్కువ ఉన్న సంగతి తెలిసిందే.

# రైతులను నట్టేట ముంచిన తుఫాను



**కోతకు సిద్ధంగా ఉన్న టైంలో నేలపాలైన పైరును చూసిన అన్నదాతలు బోరుమంటున్నారు**

**కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు**

**ఏకంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టుగా వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా**

**ఈ పెను విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని రైతులు, ప్రజలకు భరోసా ఇచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం, తుపాను ప్రభావం రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 179 మండలాలపై పడింది**

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. ఆరుగాలం శ్రమించి, పంట ఇంటికి వస్తున్న టైంలో ఈ తుపాను రైతన్నలకు అపార నష్టాన్ని మిగిల్చింది. కోతకు సిద్ధంగా ఉన్న టైంలో నేలపాలైన పైరును చూసిన అన్నదాతలు బోరుమంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు కన్నీటిపర్యం తమవుతున్నారు. ఏకంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టుగా వ్యవ సాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ పెను విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని రైతులు, ప్రజలకు భరోసా ఇచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిస్థితి ఇప్పుడిప్పుడే కుదటపడుతోంది. ఇళ్లల్లోకి చేరిన బురదను తొలగిస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం, తుపాను ప్రభావం రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 179 మండలాలపై పడింది. ఈ నష్టం కారణంగా మొత్తం 2,53,033 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. అత్యధికంగా వరి, పత్తి పంటలకు ఎక్కువగా నష్టం వాటిల్లింది. వరి పంట ఏకంగా - మిగతా3లో



# అభివృద్ధిని గెలిపించాలి

- కంటోన్మెంట్‌లో 4 వేల కోట్లతో పనులు చేపట్టాం
- జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే అదే తరహాలో అభివృద్ధి చేస్తాం
- పీజేఆర్ మరణిస్తే ఆ కుటుంబంపై పోటీ పెట్టారు
- దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది బీఆర్ఎస్సే
- వారి మోసంతో ఇల్లిల్లు తిరుగుతున్న సొంత చెల్లెలు

హైదరాబాద్ సిటీ/ యూసుఫ్‌గూడ/ బంజారాహిల్స్/ పంజాగుట్ట,

ఎన్నికల్లో చూడాల్సింది సెంటిమెంట్‌ను కాదని, అభివృద్ధిని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మాగంటి గోపీనాథ్ కుటుంబంపై తనకు సానుభూతి ఉందని, అయితే మూడుసార్లు గెలిస్తే జరగని అభివృద్ధి.. నాలుగోసారి గెలిస్తే జరుగుతుందా? అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే - మిగతా3లో


# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ, మహ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు.
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పదవీ ప్రమాణం చేయించారు
- ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు
- ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అజారుద్దీన్ కృతజ్ఞత తెలియజేశారు.




హైదరాబాద్

మాజీ క్రికెటర్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ, మహ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అజారుద్దీన్ కృతజ్ఞత తెలియజేశారు. సహచర మంత్రులు, నాయకులు ఆయనకు అభినం దనలు తెలియజేశారు. అజారుద్దీన్ రాకతో తెలంగాణ కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఆయనకు ఏ శాఖలు కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. - మిగతా3లో



## ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

- ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్.. 75 శాతం కుటుంబాల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు
- సర్వేలో సంచలన విషయాలు
- వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి
- ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతం

# టైం ఫేజ్!



- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి మరో రెండు నెలల గడువు-
- సుప్రీంను కోరిన తెలంగాణ స్పీకర్
- ముగిసిన ఫిరాయింపుల విచారణ గుడువు..
- సుప్రీం కోర్టుకు తెలంగాణ స్పీకర్ రిక్వెస్ట్
- గడువును పొడిగించాలని ఆయన తరపు లాయర్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు.
- ఎట్టి పరిస్థితుల్లో మూడునెలల్లోగా విచారణ పూర్తి చేయాలంటూ జులై 31వ తేదీన సుప్రీం కోర్టు తెలంగాణ స్పీకర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందే
- అయితే.. ఇప్పటిదాకా నలుగురి విచారణ మాత్రమే జరిగిందని, మిగిలిన వాళ్లను విచారించేందుకు రెండు నెలల గడువు పొడిగించాలని కోరిన స్పీకర్ తరపున తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి అభ్యర్థన




హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులపై సుప్రీంకోర్టు నిర్ణయించిన మూడు నెలల గడువు ముగిసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. జూలై 31న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, అంటి-డిఫెక్షన్ చట్టం కింద దాఖలైన పిటిషన్లపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు ఆదేశించింది. ఆరుగురు ఎమ్మెల్యేల విచారణ షెడ్యూల్ ఇంకా విడుదల చేయలేదు. మిగతా విచారణలకు మరో రెండు నెలల (8 వారాల) సమయం కోరుతూ సుప్రీంకోర్టును స్పీకర్ అభ్యర్థిం చారు 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌లోంచి కాంగ్రె స్‌లోకి పది మంది ఫిరాయించారు. వీరిపై అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పి. కౌశిక్ రెడ్డి - మిగతా3లో

## మన సత్తా ఏంటో ఉగ్రవాదులకు తెలిసింది

- 'ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.. భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుంది
- మన దేశం నిజమైన బలం ఏంటో పాక్, ఆ ఉగ్రవాదులకు తెలిసింది'
- దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉంది



# సీనియర్లకు కీలక పదవులు

- సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌కు కేబినెట్ హోదా
- తెలంగాణ సర్కార్ కీలక నియామకాలు
- ప్రభుత్వ సలహాదారుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగ



హైదరాబాద్

"తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనాపరంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీలోని ఇద్దరు సీనియర్ ఎమ్మెల్యేలకు కేబినెట్ హోదాతో కూడిన ముఖ్యమైన పదవులను కేటాయిం చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. రామకృష్ణ రావు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు (గవర్నమెంట్ అడ్వైజర్)గా నియమించారు. అదేవిధంగా, మంచిర్యాల ఎమ్మెల్యే కె. ప్రేమ్‌సాగర్ రావుకు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ (సివిల్ సప్లైస్ కార్పొరేషన్) - మిగతా3లో



## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..

- ఆ బిడ్డ గురించే మా బాధ అంతా
- రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన
- "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు.

# ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

**న్యూ ఢిల్లీ** :దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. ఈ వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత గాలి ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతమవుతున్నారు. కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో కీలక విషయం వెల్లడైంది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని దాదాపు 75 శాతం కుటుంబాల్లో కనీసం ఒకరు (ప్రతీ కుటుంబంలో) అనారోగ్యంతో ఉన్నారని తేలింది. ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్ నుంచి దాదాపు 15,000 కంటే ఎక్కువ కుటుంబాలపై ఈ సర్వే చేశారు. ఈ సర్వేలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తేలింది. నాలుగు కుటుంబాలకు గానూ మూడు కుటుంబాల్లో ఎవరో ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ, కళ్ల మంటలు, తలనొప్పితో ఇబ్బందిపడుతున్నారు. గత నెల చివరిలో అంటే సెప్టెంబర్ చివరిలో దాదాపు 56 శాతం ఇండ్లలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్య సమస్యలను నివేదించగా.. అక్టోబర్ చివరికి ఆ సంఖ్య 75 శాతానికి పెరిగింది. దాదాపు 17 శాతం కుటుంబాల్లో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉన్నారు. 25 శాతం కుటుంబాల్లో ఇద్దరు నుంచి ముగ్గురు అనారోగ్య సభ్యులు ఉన్నారు. 33 శాతం కుటుంబాల్లో ఒక వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా..



25 శాతం కుటుంబాలు మాత్రమే అందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఈ సర్వేలో తేలింది.

పెరుగుతున్న వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు

రాజధాని అంతటా ఊ3ఔ2 ఫ్లూ (ఊ3ఔ2 తినిటశ్రీబీవనిళిజీ), ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల కేసుల్లో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోందని వైద్యులు తెలిపారు. ప్రతి ఒక్కరిలో దీర్ఘకాలిక జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, అలసట, ఒళ్లు నొప్పులు, శ్వాసకోశ ఇబ్బందులు వంటి లక్షణాలు ఉన్నాయని చెప్పారు. వారు కోలుకునేందుకు కూడా చాలా సమయం పడుతోందని వివరించారు. ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారినే ఎక్కువగా ప్రభావితం చేస్తున్నట్లు తెలిపారు.

# అమెరికా, చైనాల కొత్త ప్రయాణం

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా? రెండో అగ్రరాజ్యం చైనా.. ఈ రెండు దేశాల మధ్య పచ్చుగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ట్రంప్ 2.0 పాలనలో చైనాపై సుంకాలతో విరుచుకుపడు తున్నాడు. చైనా కూడా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. అమెరికా దిగుమతు లపైనా సుంకాలు విధిస్తోంది. మరోవైపు అమెరికాకు ఎగమితి చేసే రేర్ ఎర్త్ మినరల్స్‌పై పట్టు బిగిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో ఇరు దేశాల అధినేతలు తాజాగా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణ కొరియా నగరం బూసాన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మధ్య గురువారం జరిగిన భేటీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. రెండు గంటలపాటు ముగిసిన ఈ చర్చలు గత కొన్ని నెలలుగా ఉత్కంఠ రేపిన వాణిజ్య ఉద్రిక్తతలకు కొంత ఊరట తీసుకువచ్చాయి.చైనాపై విధించిన 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌ను 10 శాతానికి తగ్గించారని ట్రంప్ ప్రకటించారు. ఫెంటనిల్ ముడి పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే అంశంపై జిన్ పింగ్ వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమెరికాలో పెరుగుతున్న ఓపియాయిడ్ వ్యసన సంక్షోభానికి పరిష్కారం కోసం ద్వైపాక్షిక సహకారానికి నాంది అని పరిశీలకులు అభిప్రాయపడ్డారుఇక ఇదే సమయంలో అరుదైన ఖనిజాల సరఫరాలో ఇటీవల తలెత్తిన సంక్షోభం ఈ సమావేశంలో పరిష్కారమైంది. ఇరుదేశాలు ఒక సంవత్సర కాలానికి ఎగుమతి?దిగుమతి నిర్బంధాలపై సడలింపు ఇవ్వడానికి అంగీకరించాయి. గతంలో 100 శాతం సుంకాల హెచ్చరికలు అమెరికా నుంచి రావడం, ఇప్పుడు వాటి ఉపసంహరణ చైనా పరిశ్రమలకు ఉపశమనం తీసుకువచ్చింది. చైనాతో రైతు ఉత్పత్తుల వ్యాపారం మళ్లీ మొదలవుతుందని ట్రంప్ ప్రకటించారు.



అమెరికా సోయాబీన్ ఎగుమతులకు చైనా తక్షణ అనుమతి ఇవ్వడంతో మధ్య పశ్చిమ రాష్ట్రాల వ్యవసాయ రంగానికి ఇది కీలక మలుపుగా మారనుంది.ట్రంప్ ప్రకారం, యూరప్ సంక్షోభ పరిష్కారంలో చైనా సహకరించడానికి అంగీకరించింది. ఈ అంశం వాషింగ్టన్?బీజింగ్ సంబంధాలను కేవలం ఆర్థికం దాటి గ్లోబల్ భద్రతా స్థాయి వరకు విస్తరింపజేసే అవకాశముంది. ఈ చరిత్రాత్మక భేటీ ఎయిర్‌పోర్టు పరిధిలో జరగడం ఆశ్చర్యం కలిగించింది. అయితే సమయాభావం కారణంగా తక్షణంగా ఈ వేదికను ఎంచుకున్నట్లు తెలింది. షెడ్యూల్ ప్రకారం ట్రంప్ వెళ్లే ముందు చివరి నిమిషంలో భేటీ ఏర్పాటు కావడంతో అది తాత్కాలిక ప్రదేశంలో పూర్తయింది.ప్రసంగంలో ట్రంప్ జిన్ పింగ్‌ను 'తన కాలంలో అత్యంత మేధావి నాయకుడు'గా చిత్రీకరించారు. "10లో 12 మార్కులు ఆయనకు ఇవ్వగలను" అని ఆయన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని ప్రతిబింబించాయి.ఈ భేటీతో తాత్కాలిక ఉద్రిక్తత తగ్గినప్పటికీ, పూర్తి వాణిజ్య ఒప్పందానికి మార్గం ఇంకా ప్రారంభ దశలోనే ఉందని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా వచ్చే ఏడాది చైనాపై వాణిజ్య విధానాల్లో సడలింపు ఇచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు ఈ సమావేశం ద్వారా వెలుగులోకి వచ్చాయి.

# కోటి ఉద్యోగాల హామీ.. బీహార్ ఎన్డీయే మేనిఫెస్టో రిలీజ్

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార ఎన్డీయే కూటమి మేనిఫెస్టో విడుదల చేసింది. కోటి ఉద్యోగాల హామీతో పాటు కోటి మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యంగా అందులో ప్రకటించుకుంది. శుక్రవారం పాట్నాలోని మౌర్య హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్డీయే జాయింట్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం నితీశ్‌కుమార్‌తో పాటు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌కు సరిగ్గా వారం ఉంది(నవంబర్ 6న). ఈలోపు.. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ వికసిత్ బీహార్ కోసం సంకల్ప పత్ర పేరిట ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. వలస కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న రాష్ట్రంలో కోటి ఉద్యోగాల హామీ కీలక ప్రకటనగా మారే అవకాశం కల్పిస్తోంది. అలాగే.. మహిళా సాధికారత పేరిట లక్షపతి దీదీల హామీపైనా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు.. అధికారంలోకి మళ్లీ వస్తే, నైపుణ్య గణాంక సర్వే నిర్వహిస్తామని హామీ చేర్చింది.

యువతకు కోటి ఉద్యోగాల హామీ

కోటి మంది మహిళలను లక్షాధికారుల్నిచేసే లక్ష్యంతో లక్‌పతీ దీదీ

ప్రతి జిల్లాలో కర్మాగార నిర్మాణం

రైతులకు భరోసా పెంపు(రూ.6 వేల నుంచి రూ.9 వేలకు పెంపు)



మత్స్యకారుల సాయం డబుల్(రూ.9వేలు)

వ్యవసాయ మౌలిక సదుపాయాల్లో లక్ష కోట్ల పెటటుబడి

ఎస్సీ విద్యార్థులకు రూ.2 వేల సాయం

పాఠశాలలు పునరుద్ధరించడానికి నిధుల కేటాయింపు

కేజీ టు పీజీ దాకా ఉచిత విద్య హామీ

స్కిల్ సెంటర్ల ఏర్పాటు

రైల్వే లైన్ల విస్తరణ, అభివృద్ధి ప్రాజెక్టులు

10 కొత్త పారిశ్రామిక పార్కుల నిర్మాణం.. ఇలా ఉన్నాయి

ఇప్పటికే.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. బీహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా సమక్షంలో మేనిఫెస్టోను విడుదల చేశారు. అందులో.. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది.

## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..



బిడ్డ సంరక్షణపై భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య చేస్తోన్న న్యాయ పోరాటం పై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు. ఇది ఒక చిన్నారికి సంబంధించిన కేసు. ఇది చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగా ఉన్నాడని మేం ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని మేం భావిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమె వివరాలను సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. గత విచారణలో కోర్టు స్పందిస్తూ.. "తల్లి లేక తండ్రికి ఇంతవరకు చిన్నారి కస్టడీ అప్పగించలేదు. సుప్రీంకోర్టు కస్టడీ నుంచి ఆ బిడ్డను లాగేసుకుపోయారు" అని తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. తన నుంచి విడిపోయిన రష్యన్ మహిళ వద్ద ఉన్న బిడ్డ సంరక్షణ కోసం భారత్‌కు చెందిన తండ్రి పోరాడుతున్నాడు. గతంలో న్యాయస్థానం ఆదేశాలను ఆమె పట్టించుకోలేదని ఆరోపించారు. జులై 7 నుంచి బిడ్డతోపాటు ఆమె ఆచూకీ తెలియడం లేదని, ఆమెను కోర్టు పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్యాధికారి ఆమెను లోపలికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోందన్నారు. ఆమె సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి.. అక్కడి నుంచి షార్జా మీదుగా రష్యాకు వెళ్లినట్లుగా భావిస్తున్నామని గత విచారణలో కేంద్రం వెల్లడించింది. మాస్కోలోని భారత ఎంబసీ ఆమె వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా.. రష్యా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. ఢిల్లీ పోలీసులు ఇదే విషయాన్ని వెల్లడించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఉంటే.. ఆ మహిళ అంత సులువుగా దేశం దాటి వెళ్లగలిగేవారు కాదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమె జాడ గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే ఆదేశించింది.

## పోలీసులు - నక్సల్స్ మధ్య భీకర పోరు




**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గడ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో మరోమారు తుపాకీ గర్జించింది. 288 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండే ఈ గుట్టలు తెలంగాణ ప్రాంతంలో 90 కిలోమీటర్ల పొడవునా ఉన్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఇక్కడ భద్రత బలగాలు తొలుత 'బచావో కర్రెగుట్టలు'.. ఆ తర్వాత 'ఆపరేషన్ కర్రెగుట్టలు' పేరుతో నక్సల్స్ ఏరివేతకు 24 వేల మంది పోలీసులను మోహరించాయి. డ్రోన్లతో గుట్టలను జల్లెడ పట్టాయి. అయితే.. ఆరుగురు పీఎల్‌జీ సభ్యుల(వీరిలో ముగ్గురు మహిళలు) ఎన్‌కౌంటర్ మినహా.. పెద్దగా పురోగతిని సాధించలేకపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఛత్తీస్‌గఢ్‌లోని కేంద్ర బలగాలు దేశ సరిహద్దులకు వెళ్లాయి. దీంతో.. ఉన్నఫళంగా ఆపరేషన్ కర్రెగుట్టలకు బ్రేక్ పడింది. ఆ తర్వాత ఛత్తీస్‌గఢ్ బలగాలు సైతం అబూజ్‌మఢ్‌పైనే ఎక్కువగా ఫోకస్ చేశాయి. కర్రెగుట్టల్లో 30కి పైగా భారీ కొండలు ఉండగా.. అప్పట్లో భద్రతాబలగాలు నీలం కొండ(సరాయ్), దోబే కొండలు, ఆలుబాకల్లో మూడు బేస్ క్యాంపులను ఏర్పాటు చేశాయి. వెయ్యి మంది మావోయిస్టులు తలదాచుకున్న ఓ కలుగును గుర్తించాయి. అంతకు మించితే.. పెద్దగా పురోగతి సాధించింది లేదు. శుక్రవారం ఉదయం భద్రతాబలగాల బేస్ క్యాంపులపై మావోయిస్టులు మెరుపు దాడులు చేసినట్లు సమాచారం. "కేంద్ర బలగాలు కొత్త క్యాంపును ఏర్పాటు చేసే క్రమంలో కర్రెగుట్టల్లోకి వెళ్లాయి. ఆ సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. దానికి ప్రతిగా భద్రతాబలగాలు ఎదురు కాల్పులకు దిగాయి. సుమారు గంట పాటు కాల్పులు కొనసాగాయి. ఇరువైపులా ప్రాణనష్టం జరిగిన దాఖలాలు కనిపించడం లేదు" అని ఓ అధికారి 'సాక్షి డిజిటల్'కు వివరించారు.

**ఇంకా 400 మంది మావోయిస్టులు?**

తాజా ఘటనతో కర్రెగుట్టల్లో ఇంకా 400 మంది దాకా మావోయిస్టులు తలదాచుకుని ఉంటారని కేంద్ర బలగాలు భావిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్‌కౌంటర్ల సందర్భంలోనూ పీఎల్‌జీ దళ కమాండర్లు మృతిచెందారని, ఇప్పుడు కూడా హిడ్మా నేతృత్వంలోని పీఎల్‌జీ ఒకటో బెటాలియన్ దళానికి చెందిన మావోయిస్టులు కర్రెగుట్టల్లోని కొండల్లో తలదాచుకుని ఉంటారని అభిప్రాయపడుతున్నాయి. తాజా ఘటనతో పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. అయితే.. మోంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో కర్రెగుట్టల్లో నడక కష్టంగా మారిందని, బురద, ఊబులతో ప్రమాదం పొంచి ఉందని బలగాలు భావిస్తున్నాయి. కూంబింగ్ మార్గాల్లో విష సర్పాలు కనిపిస్తున్నట్లు చెబుతున్నాయి. దాంతో.. డ్రోన్ల సాయంతో కూంబింగ్‌కు సన్నాహాలు చేస్తున్నాయి.

## మన సత్తా ఏంటో ఉగ్రవాదులకు తెలిసింది



'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన దేశం నిజమైన బలం ఏంటో శత్రుదేశానికి తెలిసిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని ప్రస్తావించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ తన శత్రుదేశ భూభాగంలోకి ప్రవేశించి దాడి చేయగలదన్న స్పష్టమైన సందేశాన్ని ప్రపంచానికి పంపిందన్నారు. 'ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.. భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచమంతా చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో పాక్, ఆ ఉగ్రవాదులకు తెలిసింది' అని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు.

# అభివృద్ధిని గెలిపించాలి

-మొదటిపేజీ తరువాయి

ఏంటో చూపిస్తామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం రాత్రి రోడ్డు షో నిర్వహించారు. వెంగళ్‌రావునగర్, సోమాజిగూడ జవహర్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. బీఆర్ఎస్ వాళ్లు సెంటిమెంట్‌ను చూపించి గెలిపించాలంటున్నారని, కానీ.. 2007లో పీజేఆర్ మరణించినప్పుడు ఆయన కుటుంబంలోని వ్యక్తిని ఏకగ్రీవం చేద్దామంటే జాన్తానై అంటూ అభ్యర్థిని నిలబెట్టలేదా? అని ప్రశ్నించారు. నాడు చంద్రబాబునాయుడు, బీజేపీ కూడా పీజేఆర్‌పై ఉన్న గౌరవంతో రాజకీయ వైరుధ్యాన్ని పక్కన పెట్టారని, పీజేఆర్ కుటుంబానికి అండగా నిలిచి.. మరణించిన కుటుంబంలో ఏకగ్రీవానికి ప్రయత్నించారని తెలిపారు. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఈ మంచి సంప్రదాయాన్ని తుంగలో తొక్కి.. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా? అని నిలదీశారు. పీజేఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్.. నేడు సానుభూతి ఓట్లను అడుగుతోందని మండిపడ్డారు.

**కంటోన్మెంట్‌లో రూ.4వేల కోట్లతో పనులు..**

"ఆనాటి సీఎం, మునిసిపల్ శాఖ మంత్రి మీ బస్తీలకు వచ్చారా? మీ సమస్యలను పరిష్కరించారా? పదేళ్లలో ఏనాడైనా సినీ కార్మికులను కలిశారా? పలకరించారా? కనీసం వాళ్ల ఆరోగ్యం దెబ్బతింటే దవాఖానాల్లో మందు వేయాలనే ఆలోచన చేశారా?" అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో సానుభూతి కన్నీళ్ల ముసుగులో గెలవాలని అనుకుంటే.. అక్కడి ప్రజలు అభివృద్ధి కావాలంటూ శ్రీగణేష్‌ను గెలిపించారని తెలిపారు. కంటోన్మెంట్‌లో ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ ఇబ్బందిగా మారిన ఎలివేటెడ్ కారిడార్లను, రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నామని, రూ.4 వేల కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రాంతం నుంచి ఓట్లు వేయించుకొని సికింద్రాబాద్



నుంచి రెండుసార్లు ఎంపీ, కేంద్ర మంత్రి అయిన కిషన్‌రెడ్డి.. మెట్రోరైలుకు, మూసీనది అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. "ఉప ఎన్నిక రాగానే జూబ్లీహిల్స్‌లో కార్పెట్ బాంబింగ్ చేస్తారట! సిగ్గుండాలి.. పాకిస్తాన్ మీద బాంబులు వేయరుగానీ.. జూబ్లీహిల్స్‌లో కార్పెట్ బాంబింగ్ చేయడానికి ఇదేమైనా బీజేపోళ్లా బాబు జాగీరా? ఎవరైనా అభివృద్ధి చేయాలనుకుంటారు. బీజేపీ వాళ్లు బిచ్చమడిగేందుకు వస్తారా?" అంటూ రేవంత్ మండిపడ్డారు. నగరాన్ని అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని, తమకు పుట్టగతులు ఉండవనే ఉద్దేశంతో బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎసలది ఫెవికాల్ బంధమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ చచ్చిపోయి బీజేపీని గెలిపించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా రాష్టానికి నయా పైసా తీసుకొచ్చారా? అని నిలదీశారు..

**బీఆర్ఎస్‌కు ఓటేస్తే పథకాలు రద్దవుతాయి..**

పేదోళ్ల అండగా నిలబడితేనే రెండుసార్లు కేసీఆర్ సీఎం అయ్యారని, మోదీ మూడుసార్లు ప్రదాని అయ్యారని సీఎం రేవంత్ అన్నారు. కానీ, ఏనాడు పేదలకు రేషన్‌కార్డు, సన్నబియ్యం, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించారా? ప్రశ్నించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే.. ఆటోవాళ్లను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ బస్సు ఉచితం బంద్ చేయాలంటూ ఆటోల్లో తిరుగుతూ ఫొటోలు దిగుతున్నారని విమర్శించారు. బీఆర్ఎసకు ఓటేస్తే పిల్లలకు పెడుతున్న సన్నబియ్యం రద్దవుతాయని, పేదోళ్లకు రూ.200 ఉచిత విద్యుత్ బంద్ అవుతుందని, 25 వేల మందికి ఇచ్చిన రేషన్‌కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం రద్దవుతాయని తెలిపారు.

# ఆ ఐదు జిల్లాల్లో ముందుగా వరికొనుగోళ్లు

**ఖమ్మం :** మొంథా తుఫాను ప్రభావంతో ఉత్పన్నమైన పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని.. నష్టపోయిన జిల్లాల్లో ముందుగా కొనుగోళ్లు ప్రారంభించాలని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. అధికారుల సెలవులను రద్దు చేసి.. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, 24 గంటల పరిస్థితిపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న అత్యవసర పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత అప్రమత్తత ప్రకటించింది. గురువారం నాడు మంత్రులు.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు , ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి, రైతులకు నష్టం జరగకుండా ఉండేందుకు తక్షణమే చేపట్టాల్సిన సహాయక చర్యలు, ధాన్యం సేకరణ ప్రక్రియపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా వరి కోతల కాలంలో అనుకోకుండా ఏర్పడిన ఈ ఘటపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రతి గింజనూ కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని చెప్పారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ముందుగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, హన్మకొండ లాంటి జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి.. వారికి పూర్తి బాధ్యతలు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు.



అధికారులు ఎవరైనా సెలవులను రద్దు చేసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించాలని.. నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ప్రతి 24 గంటలకు ఒకసారి రోజువారీ నివేదికలను కలెక్టర్లకు అందించాలని, పౌర సరఫరాల విభాగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అధికారుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక 24 గంటల మానిటరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండేలా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ఆదేశించారు. చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల వద్ద నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. స్థానికులను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను మళ్లించాలని, అవసరమైతే ధాన్యాన్ని సమీపంలోని ఫంక్షన్ హాళ్లు లేదా ఇతర సురక్షిత ప్రదేశాలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# 2 గంటలకు 11 కోట్లు

**హైదరాబాద్ :** ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఒక్క సలహా కోసం రూ.11 కోట్లు డిమాండ్ చేసిన ఘటన చర్చనీయాంశమైంది. హైదరాబాద్‌కు చెందిన ఓ ఇంజనీరింగ్ కంపెనీ కొత్త ప్రొడక్ట్ మార్కెటింగ్ కోసం ఆయన సలహా కోరగా.. కేవలం రెండు గంటల కన్సల్టేషన్ కోసం ఈ భారీ మొత్తం అడిగినట్లు సమాచారం. 2019లో వైఎస్సార్‌సీపీకి వ్యూహకర్తగా పనిచేసి తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన ప్రశాంత్ కిషోర్, ప్రస్తుతం రాజకీయాలతో పాటు వ్యాపార, సలహా రంగాల్లోనూ కొనసాగుతున్నారు. అయితే ఈ ఫీజు వివరాలు బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తన వృత్తిపరమైన సేవలకు తీసుకునే భారీ ఫీజు గురించి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారాయి. కేవలం ఒక్క సలహా కోసం ఆయన ఏకంగా రూ. 11 కోట్లు డిమాండ్ చేశారని.. ఆ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నానని ఆయన ఇటీవల స్వయంగా వెల్లడించారు. ప్రశాంత్ కిషోర్ ఈ సలహా సేవలను హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు అందించినట్లు తెలుస్తోంది. నవయుగ కంపెనీ తమ నూతన ఉత్పత్తిని



మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు అవసరమైన వ్యూహాలు, సలహా కోసం ప్రశాంత్ కిషోర్ నుంచి కన్సల్టేషన్ కోరింది. వారి ఉత్పత్తిపై ఆలోచనలు పంచుకోవడం, మార్కెటింగ్ టిప్స్, వ్యూహాత్మక సలహా అందించడానికి ప్రశాంత్ కిషోర్ కేవలం రెండు గంటల సమయాన్ని వెచ్చించినందుకు గాను ఈ భారీ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది ఆయన వ్యూహకర్తగా వ్యక్తిగత బ్రాండ్‌కు ఉన్న అపారమైన విలువను స్పష్టం చేస్తుంది. ప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం బిహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీని స్థాపించి చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నారు. తన రాజకీయ కార్యక్రమాలకు నిధులు ఎక్కడ నుంచి వస్తున్నాయని ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో ఆయన ఈ ఆదాయ వివరాలను ఇటీవల బయటపెట్టారు. తాను అందుకున్న ఫీజుపై జీఎస్టీ , ఆదాయ పన్ను సక్రమంగా చెల్లించి, మిగిలిన మొత్తాన్ని తన పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన ధైర్యంగా ప్రకటించారు. డొల్ల కంపెనీల నుంచి నిధులు వస్తున్నాయనే ఆరోపణలను ఆయన బలంగా తిప్పికొట్టారు. ప్రశాంత్ కిషోర్ గతంలో 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తగా పనిచేసి.. ఆ పార్టీ ఘన విజయానికి కీలక భూమిక పోషించారు. దీని ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు విశేష ప్రాచుర్యం లభించింది. ప్రశాంత్ కిషోర్ ఈ అసాధారణ సంపాదన కేవలం ఎన్నికల వ్యూహాలకే పరిమితం కాకుండా.. కార్పొరేట్ రంగంలో కూడా ఆయన వ్యూహాత్మక సలహాకు ఉన్న అత్యధిక డిమాండ్‌ను తెలియజేస్తుంది.

## రైతులను నట్టేట ముంచిన తుఫాను

-మొదటిపేజీ తరువాయి

2,82,379 ఎకరాల్లో దెబ్బతినగా, పత్తి పంట 1,51,707 ఎకరాల్లో నష్టపోయింది. నష్ట తీవ్రత జిల్లాల వారీగా పరిశీలిస్తే, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నష్టం జరిగింది. ఈ ఒక్క జిల్లాలోనే సుమారు 1,30,200 ఎకరాల్లో పంట దెబ్బతింది. తర్వాత ఖమ్మం జిల్లాలో 62,400 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 52,071 ఎకరాల్లో పంట మునిగింది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోనూ నష్టం తీవ్రంగా ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి. సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రాథమిక అంచనాలు అందిన తరువాత, ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. నష్టపోయిన రైతులకు ఎంత పరిహారం ఇవ్వాలన్న దానిపై సీఎంతో చర్చించిన తర్వాతనే తుది నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి తుమ్మల వెల్లడించారు. తక్షణ సాయంగా రూ.10 వేల పరిహారాన్ని మంత్రి ప్రకటించారు. పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో లక్షల ఎకరాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. వరి కోత సమయంలో నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి పూర్తిగా తగ్గుతుందనే భయం వారిని వెంటాడుతోంది. కల్లాల్లో, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం సైతం కొట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో ఒక మహిళా రైతు వీడియోను షేర్ చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన తారవ్వ అనే మహిళా రైతు అధికారుల కాళ్లు పట్టుకుని ఆవేదన వ్యక్తం చేయడం, ఈ భారీ వర్షాలు రైతులకు ఎంతటి నష్టాన్ని మిగిల్చాయో అర్థం చేసుకోవడానికి ఒక నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం ఏ మాత్రం సరిపోదని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టం నీటిపాలైన రైతులను ఆదుకోవాలంటే, ఒక్కో ఎకరాకు కనీసం రూ.50 వేల పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం పరిహారం మాత్రమే కాకుండా, ఈ కష్టకాలంలో రైతులకు ప్రభుత్వం అదనపు భరోసా కల్పించాలని ఆమె అభిప్రాయపడ్డారు. యాసంగి పంటల సాగు కోసం రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని, తక్షణమే రైతు భరోసా సాయాన్ని విడుదల చేయాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

**ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పర్యటన**

తుపాను బాధితులకు భరోసా ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. సీఎం పర్యటన తుపాను ప్రభావిత జిల్లాల్లో జరుగుతుందని మంత్రి తుమ్మల గతంలోనే ప్రకటించారు. దానిలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు గ్రేటర్ వరంగల్‌లో విస్తృతంగా పర్యటించాన్నారు. హైదరాబాద్ బేగంపేట నుంచి మధ్యాహ్నం 12:45 గంటలకు బయలుదేరిన సీఎం, ముందుగా హుస్నాబాద్, వరంగల్‌లో వరద దెబ్బతిన్న ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు ఆ తర్వాత, వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు మధ్యాహ్నం 1:45 గంటలకు చేరుకున్నారు. అక్కడ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి వరంగల్ నగరంలోని మూడు ప్రధాన కాలనీలలో పర్యటించారు. ముంపుకు బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు.

## టైం ఫీజ్!

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. ఈ పిటిషన్లపై స్పీకర్ విచారణలు జరుగుతున్నాయి. స్పీకర్ ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్యేల విచారణలు పూర్తి చేశారు. మిగతా ఆరుగురి విషయంలో షెడ్యూల్ విడుదల కాలేదు. జూలై 31న జస్టిస్ బెంచ్ జారీ చేసిన తీర్పులో ఎమ్మెల్యేలు విచారణను వాయిదా వేయకూడదు. మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలి అని ఆదేశించింది. అక్టోబర్ 24 నుంచి చేసిన విచారణలు కూడా పూర్తి కాకపోవడంతో, స్పీకర్ మిగతా కేసులకు 'విస్తృత విచారణ అవసరం' అని చెబుతూ మరో 8 వారాల సమయం కోరారు. ఈ అభ్యర్థనపై సుప్రీంకోర్టు త్వరలో విచారణ జరుపనుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం తెలంగాణలో వివాదాస్పదంగా మారింది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు కానీ సాంకేతికంగా వారు బీఆర్ఎస్ సభ్యులుగానే ఉన్నారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం వారు పార్టీ మారితే స్పీకర్ అనర్హతా వేటు వేయాల్సి ఉంటుంది. అయితే నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలన్నది స్పీకర్ ఇష్టం. గడువు లేదు. దీనిపై సుప్రీంకోర్టు.. స్పీకర్ కు మూడు నెలల గడువు పెట్టింది. విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. విచారణ నెమ్మదిగా సాగుతోంది. మొదట అందరికీ ..అంటే ఫిరాయించిన పది మందికి నోటీసులు జారీ చేశారు. వారిలో ఎనిమిది మంది మాత్రమే వివరణ ఇచ్చారు. కడియం శ్రీహరితో పాటు దానం నాగేందర్ ఎలాంటి వివరణలు ఇవ్వలేదు. వారు ఇంకా గడువు కోరుతున్నారు. మరోవైపు మిగతా ఎనిమది మంది మాత్రం తాము పార్టీ మారామని ఎవరు చెప్పారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. సీఎంను మర్యాదపూర్వకంగా కలిశామని.. తాము పార్టీ మారలేదని.. చెబుతున్నారు. పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని అంటున్నారు. వారు కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. దానం నాగేందర్ మాత్రం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. కడియం శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ తరపున ఎంపీగా గెలిచారు. ఈ క్రమంలో .. అసలు ఉపఎన్నికలు రాకుండా స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సుప్రీంకోర్టు గడువు ఇస్తే.. ఆ రెండు నెలల తర్వాత అయినా ఏదో ఓ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.

## సీనియర్లకు కీలక పదవులు

-మొదటిపేజీ తరువాయి

చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు పదవులకు కేబినెట్ హోదా కల్పించడం గమనార్హం. కొంతకాలంగా మంత్రివర్గంలో చోటు కోసం ఈ ఇద్దరు సీనియర్ నేతలు ఎదురుచూస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో, వారిని సంతృప్తిపరిచేందుకే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి అనుభవాన్ని ప్రభుత్వానికి ఉపయోగించుకోవడంతో పాటు, పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా ఉత్తర్వులతో ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వచ్చినట్లయింది.

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతానికి చాలా శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. మైనార్టీ సంక్షేమం, విద్యా, హోంశాఖ అన్నీ కూడా రేవంత్ తన వద్దే ఉంచుకున్నారు. ఇందులో ఏ శాఖను ఆయనకు ఇస్తారనే ఆసక్తి నెలకొంది. అయితే మైనార్టీ సంక్షేమ శాఖ లేదా క్రీడా శాఖ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. 1963 ఫిబ్రవరి 8న అజారుద్దీన్ హైదరాబాద్‌లో జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య, నిజాం కాలేజీలో బీకాం పూర్తి చేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టి ప్రత్యేకమైన స్టైల్‌తో గుర్తింపు తెచ్చారు. అరంగేట్రం చేసిన తొలి మూడు టెస్టుల్లోనే సెంచరీలతో అప్పట్లో రికార్డుల మోత మోగించారు. అరంగేట్రం చేసిన ఐదేళ్లకే టెస్టు కెప్టెన్ అయ్యారు. 16 ఏళ్లపాటు క్రికెట్ ఆడిన అజారుద్దీన్ అద్భుతమైన విజయాలు సొంతం చేసుకున్నారు. తర్వాత అనూహ్యమైన మ్యాచ్‌ఫిక్స్ కేసులో ఇరుక్కొని ఆటకు దూరమయ్యారు. 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరిన అజారుద్దీన్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత తెలంగాణలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ మధ్య ఆయన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా మండలికి పంపించింది. ఇప్పుడు మంత్రి పదవితో గుర్తింపు తీసుకొచ్చింది.

**ఏ శాఖ ఇచ్చినా ఓకే: మంత్రి అజారుద్దీన్**

తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ ఇవాళ(శుక్రవారం) ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. ఈ మేరకు.. అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు.

# అన్యాయాన్ని ప్రశ్నించినందుకు జీవన ఉపాధిని కోల్లగొట్టిన వైనం

**ఏజెన్సీలో అక్రమ కట్టడాలు తొలగించాలి, 1/70 చట్టాన్ని అమలు చేయాలి అన్నందుకు వేధింపులు**

**తప్పుడు కేసులు సైతం ధైర్యంగా ఎదుర్కొంటు లొంగనందుకు దాడులు హత్యయత్నం**

**సామాన్యుడి అస్త్రం వై రామవరం :** .. తీవ్రంగా ఖండించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ వై రామవరం మండలం, వై రామవరం గ్రామానికి చెందిన లండా శారదా దేవి అనే మహిళ, ఒక ఆదివాసి కుటుంబం పై జరుగుతున్న దాడిని ఆపి ప్రశ్నించినందుకు వై రామవరం కి చెందిన నాన్ ట్రైబల్స్, రెవిన్యూ, పోలీస్ అధికారులు కక్ష కట్టి తనపై పోలీస్ కేసులు పెట్టించినట్లు, గ్యాస్ గోడం నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్న గ్యాస్ గోడౌను కూడా సీజ్ చేసినట్లు, అయినా లొంగకుండా నాన్ ట్రైబల్ అక్రమాలపై ప్రశ్నించినందుకు చివరికి తనపై దాడులు చేస్తున్నట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘానికి లిఖితపూర్వకంగా న్యాయం చేయాలని కోరడం జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బాధితురాలు తెలిపిన వివరాలను మీడియాకు వివరాలు తెలియజేస్తూ 2023 వ సంవత్సరం లో వైరామవరం గ్రామానికి చెందిన ఒక ఆదివాసి కుటుంబం పై దాడి చేస్తూ వారి పూరిగుడిసెను సైతం కూల్చివేసినందుకు సాటి ఆదివాసిగా ఆ దాడిని ఖండిస్తూ బాధితులు పక్షం నిలబడినందుకు లండా శారదా దేవి అనే మహిళపై స్థానిక పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు 1/70 చట్టాన్ని ఉల్లంఘించి వై రామవరం మండలంలో షాపులు గృహాలు నిర్మించిన నాన్ ట్రైబల్స్ అందరు కలిసి తనపై కక్ష కట్టి దాడులు చేయించడం, ఎల్ టి ఆర్ కేసులు వెనక్కి తీసుకోవాలని బెదిరించడం వంటివి జరిగాయని, అంతేకాక నాన్ ట్రైబల్స్ ఆదివాసి మహిళలను రెచ్చగొట్టి బాధితురాలైన లండా శారదా దేవి పైదాడులు చేయించినట్లు, అంతేకాక తప్పుడు కేసులు కూడా బనాయించడం జరిగిందని ఆయన తెలియజేశారు. వీటన్నిటిని కూడా తట్టుకుంటూ 1/70 చట్టాన్ని అమలు చేయాలని, నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు తొలగించాలని ఎల్ టి ఆర్ కేసులు పెట్టినందుకు వై రామవరం తాసిల్దార్ కక్షపూరితంగా బాధితురాలు అయిన లండ శారదా దేవి నిర్వహిస్తున్న గ్యాస్ గోడౌన్ ను అక్రమంగా సీజ్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇవన్నీ కొనసాగుతున్న ఉండగానే నిన్న కూడా అనగా గురువారం నాడు బాధితురాలు( శారదా దేవి)పై కొందరు మహిళలు దాడి చేయడం జరిగిందని ఆ మహిళలను కూడా రెచ్చగొట్టింది నాన్ ట్రైబల్స్ అని ఆయన తెలియజేశారు. తనపై విచక్షణారహితంగా దాడి చేశారని వైరామవరం పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. ఈ దాడి విషయాన్ని ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా పరిగణించిందని బాధితురాలు సంఘాన్ని ఆశ్రయించినందుకు బాధితురాలు పక్షాన ఆదివాసి సంక్షేమ పరిషత్ కూడా న్యాయపోరాటం చేస్తుందని ఆయన తెలియజేశారు. వైరమవరం ఎమ్మార్వో, ఆర్ఐ మరియు ఎస్ ఐ ల పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ



మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని. అలాగే నిన్న జరిగిన దాడి పై కూడా కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, మరియు ఈరోజు జిల్లా ఎస్పీ కి ఆన్లైన్లో( వాట్సాప్ మరియు మెయిల్, రిజిస్టర్ పోస్ట్ ద్వారా) ఫిర్యాదు చేయడం జరిగింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ తరపునుంచి కూడా బాధితురాలకు న్యాయం చేయాలని దాడి చేసిన వారిపై మరియు వెనకుండి దాడి చేయించిన నాన్ ట్రైబల్స్ పై, కక్షపూరితంగా వ్యవహరిస్తున్న రెవిన్యూ పోలీస్ అధికారులపై రాష్ట్ర డిజిపి మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ ఎస్ టి, మహిళ, మానవ హక్కుల కమిషన్ కు నేరుగా ఫిర్యాదు చేయబోతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. హక్కుల కోసం ప్రశ్నించే వారిపై కక్షపూరిత చర్యలు తీసుకోవడం దుర్మార్గమైన చర్యని దీని పర్యవసానాన్ని అధికారులు త్వరలోనే చూస్తారని ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరించింది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ఇందిరాగాంధీకి ఘన నివాళి

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకుని శు క్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్నగారి రాజు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రజ్ఞాపూర్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, సీనియర్ నాయకులు మతీన్, గుంటుకు శ్రీనివాస్, కప్ప భాస్కర్ మాట్లాడుతూ, ఉక్కు మహిళ భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని భారత దేశంలో ఒక విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన ఘనత ఇందిరాగాంధీకే దక్కిందని, నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని



వారిని స్మరించుకుంటూ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలలు వేయడం జరిగిందని ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గుండు లక్ష్మణ్,ఏ ఏం సీ డైరెక్టర్ యాదగిరి, సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి, జంగం రమేష్, కప్ప భాస్కర్ జహంగీర్, ప్రేమ్ కుమార్,లక్ష్మణ్, సాజిద్ ,శివులు,నాగరాజు, ఎగ్బాల్,దయ్యాల యాదగిరి,అజార్,జహీర్,ఖాజా, అసన్ పాషా,శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

# గోదావరి నది విశిష్టతను తెలుపుతూ కవి గొడవర్తి శ్రీనివాస్ రాసిన "మా తల్లి గోదావరి"గానం

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :**కవితలు రాయడంలో ఆలమూరు మండలంలోని పెద్దపళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గొడవర్తి శ్రీనివాస్ చెప్పుకోదగినవారు. తెలుగు సాహిత్యంలో యువ కవిగా ఆయన ప్రత్యేకమైన స్థానాన్ని సాధించారు. తన చిన్న వయసులోనే కవితా రచనపై ఆసక్తి పెంచుకుని సుమారు 100 పైగా కవితలు రచించి గుర్తింపు పొందారు. ఆయన తన భావోద్వేగాన్ని వెల్లగక్కుతూ,కవితా నేర్పును ప్రదర్శిస్తూ పలు కవితలను రచించారు. అయితే ఏడాదిన్నర క్రితం ఆయన ఆలమూరోళ్ళ కథలు అనే పుస్తకాన్ని సంకలనంగా తీసుకువచ్చారు. అందులో పొందుపరచిన మా "తల్లి గోదావరి" అనే కవితను ఎం.ఎస్.బి క్రియేషన్స్ ద్వారా ఆకుల సూర్య పాటగా మలిచి సోషల్ మీడియా వేదికగా శుక్రవారం యూట్యూబ్లో విడుదల చేశారు.ఈ పాటను చూసిన నెటిజన్లు ఆనందం వ్యక్తం చేస్తూ లైకులు కొడుతున్నారు. ఈ గేయాన్ని ఆస్వాదిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తెలుగు సాహిత్యంలో గోదావరి స్థానం విశిష్టమైంది. తెలుగు తొలి కవిత పుట్టింది గోదావరి తీరంలోనే..ఆదికవి నన్నయ్య మొదలుకుని శ్రీనాథుడు సహా మహాకవులంతా గోదావరి సోయగాన్ని తమ గ్రంథాల్లో కొనియాడారు. ఆధునిక కాలంలో అడవి బాపిరాజు, దేవులపల్లి, అద్దేపల్లి, వేటూరి మొదలైన కవులు గోదావరి అందాలను తమ కవితల్లో పొందుపరిచారు. ప్రముఖ సినీ దర్శకుడు వంశీ వంటి వారు గోదావరి, ఈ ప్రాంత అందాలను తెలుగు తెరపై నయన మనోహరంగా చిత్రీకరించారు. మన సీమకు మూలమైన గోదావరి సోయగాలు నేటికీ కవుల మనసులను రంజింప చేస్తూ ప్రేరణ ఇస్తున్నాయనడానికి నిదర్శనంగా గొడవర్తి రాసిన కవిత నిలుస్తుందని




పలువురు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పాటను రచించిన శ్రీనివాస్, వీడియోగా రూపొందించిన ఆకుల సూర్య లను అభినందిస్తూ శ్రీనివాస్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉత్తమ రచనలు అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# రావులపాలెం "నాగభూషణం మాస్టారు" మృతి

**సామాన్యుడి అస్త్రం కొనసీమ :** రావులపాలెం కు చెందిన కుడిపూడి నాగభూషణం(83) మాస్టారు మృతి చెందారు. ఆయన వృద్ధాప్యంతో గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మండపేట మండలం ఏడిద సావరంకు చెందిన ఈయన ప్రభుత్వ ఉపాధ్యాయునిగా కపిలేశ్వరపురం మండలం నేలటూరు,ఆత్రేయపురం మండలం లొల్ల,ర్యాలి, ఆలమూరులలో పనిచేసి రావులపాలెం మండలం వెదిలేశ్వరం జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా 2000 సంవత్సరంలో పదవీ విరమణ చెందారు. ఆయన సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో తీర్చిదిద్దారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా పనిచేసిన కపిలేశ్వరం జమిందారు సోదరులు ఎస్బీకే పట్టాభి రామారావు, సత్యనారాయణ రావు లు,సంగిత వెంకటరెడ్డి వంటి ప్రముఖులతో ఈ మాస్టారుకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవి.ఉపాధ్యాయ సంఘ నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది.సేవా కార్యక్రమాలు చేయడం లోనూ ముందుండేవారు.ఎన్నో సత్కారాలు, సన్మానాలు అందుకున్నారు. ఈయన కుమారుడు మెహర్ చైతన్య గోపాలపురం గరల్స్ హైస్కూల్ ఉపాధ్యాయునిగా పని చేస్తుండగా, కుమార్తెలు సత్యవేణి,బాను లు హైదరాబాదులో స్థిర పడ్డారు. నాగభూషణం మాస్టారు మృతికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జిల్లా వైకాపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, నియోజక జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు,ఎంపిపి కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి వీరెడ్డి, జెడ్పీటిసీ కుడిపూడి శ్రీనివాస్ తదితరులు సంతాపం వ్యక్తం చేసారు.



## వెంకట్రావుపేట గద్దెగుట్ట చెరువు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** వెంకట్రావుపేటలోని గద్దె గుట్ట చెరువు లీకేజీ కాగా, రోడ్డు నుంచి ఇంచార్జి కలెక్టర్ అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి పరిశీలించారు. చెరువు సామర్థ్యం, పరివాహక ప్రాంతం ఇతర వివరాలు నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవహిస్తున్న వరద కాలువను దాటి చెరువు కట్ట మీదికి వెళ్లి పరిశీలించారు. కట్టకు ప్రమాదం లేకుండా స్లూయిజ్ గేట్లు, మత్తడి ద్వారా వరద ప్రవాహాన్ని కింద ఉన్న కేశవరావు చెరువుకు పంపిస్తున్నట్లు అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. నీటి సామర్థ్యం తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో లీకేజీ కి మరమ్మత్తులు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.ఇక్కడ జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్,ఆర్బి ఈఈ నరసింహ చారి, జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్ర ప్రకాష్, ఆర్బి డీఈ శాంతయ్య, నీటి పారుదల శాఖ డీఈ క్రాంతి కుమార్, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

**జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం - ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి**




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం జూబ్లిహిల్స్ రహమత్ నగర్, అంజయ్య కాలనీలో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఏ ఏం సి చైర్మన్ నరేందర్ రెడ్డి,గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,సి సి ఐ పత్తి కొనుగోలు కమిటీ సభ్యుడు చిట్కుల శివారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని,జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత కరెంటు సన్న బియ్యం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ప్రజలు ఉన్నారని, నవీన్ యాదవ్ ప్రజల మనిషిని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు నవీన్ యాదవ్ కు అఖండ మెజారిటీతో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్, డప్పు గణేష్,స్థానిక నాయకులు,శివకుమార్, జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను రక్షిస్తారా లేదా భక్షిస్తారా..

**శాంతిభద్రతలే కరువయ్యాయి అనుకుంటే ఆడబిడ్డల మీద జరుగుతున్న అత్యాచారాలను ఇంకా సంహరించలేరా.**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్ కూటమి ప్రభుత్వం మీద తీవ్ర ఆగ్రహం.**



**సామాన్యుడు అస్త్రం కోనసీమ :** తునిలో మైనర్ బాలికపై నారాయణరావు అనే వ్యక్తి చేసిన దారుణం మరువకముందే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమలో ఐ.పోలవరం మండలం బాణాపురంలో మరో పైశాచిక ఘటన వెలుగు చూసింది. ఐ.పోలవరం మండలం బాణాపురం గ్రామానికి చెందిన 10 ఏళ్ల ఆరవ తరగతి చదువుతున్న బాలికపై పునరావృతంగా అఘాయిత్యం చేసిన రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ (బాబీ) పై పోక్సో చట్టం ప్రకారం, ఐపీసీ సెక్షన్స్ ప్రకారం తీవ్రంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మైనర్ బాలికలపై,మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువైపోయాయని దీనికి పూర్తిగా హోమ్ మినిస్టర్ అనిత బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంజాయి రాష్ట్రంగాను, మద్యం ఆంధ్ర ప్రదేశ్ గాను మారిపోయిందని దీనివల్ల ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వెలుగులోకి వచ్చే సంఘటనలు కొన్ని మాత్రమేనని, రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నప్పటికీ గుట్టుగా ఉంచుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. మహిళలపై,బాలికలపై ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతుంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ సీపీ పార్టీ తరపున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మొంథా తుఫాన్ కారణంగా... పునరావాస కేంద్రాలలో ఉన్నవారికి నగదు, నిత్యవసర సరుకులు పంపిణీ...

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** మొంథా తుఫాన్ కారణంగా ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నగదు, నిత్యావసర సరుకులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చేతులమీదిగా శుక్రవారం నేలటూరు, ఏడిద సీతానగరం గ్రామాలలో పంపిణీ చేయటం జరిగింది. కపిలేశ్వరపురం మండలం, నేలటూరు గ్రామానికి సంబంధించి మొత్తం 13 మందికి గాను 9 మందికి వెయ్యి రూపాయలు చొప్పున, 4 కుటూంబాలకు మూడు వేలు చొప్పున, మండపేట మండలం, ఏడిద సీతానగరం గ్రామానికి సంబంధించి 18 మందికి గాను 14 మందికి వెయ్యి రూపాయలు చొప్పున, 4 కుటూంబాలకు మూడు వేలు చొప్పున అందించారు. అంతేకాకుండా ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, మత్స్యకార కుటుంబాలకు ప్రత్యేకించి 50 కేజీల బియ్యం అందజేశారు. బియ్యం తో పాటు ఒక లీటరు వంట నూనె, ఒక్కో కేజీ చొప్పున కందిపప్పు, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.



ప్రాణ, పశు, ఆస్థి నష్టం ఉండొద్దనే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పెనుమత్స వెంకటవర్మ రాజు, ఎంపిటిసి అడ్డాల శ్రీదేవి రామరాజు, అయినంపూడి నాగరాజు, నంబూరి రామరాజు, ముధునూరి రంగరాజు, రవ్వ శ్యామ్యుల్ రాజు, మోటూరి రాజుబాబు, మేడిద భూషనం, ఆచంట రమేష్, ఇందుకూరి శ్రీనివాసరావు, పర్వతిన వీర్రాజు, ఎర్రబ్బు, రుద్రాక్షుల సోమేష్, నక్కా జనార్ధన, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలో విద్యుత్ శాఖ అధికారులు జల్సాలు ..

విధులు గాలిలో విద్యుత్ శాఖ అధికారులు మత్తులో .

వచ్చింది విద్యుత్ పనికి - చేసేది మాత్రం మద్యం త్రాగడం , జల్సాలు చేయడం .

ఉన్నత అధికారులు పూర్తి స్వేచ్ఛతో పూర్తి అండదండలతో వీరిని ఆపేవారే లేరు.

ఏ.ఈ కి పత్రిక ప్రతినిధి ఫోన్ కాల్ ద్వారా సమాచారం ఇస్తే నేను ఎం చేయాలి వాళ్ళను సస్పెండ్ చేయాల్నా అని ఘరం.

ఉంకో గంట అవుతే నాకు డ్యూటీ ఉండదు నేడు నా రిటైర్మెంట్ నా కుటుంబ సభ్యులతో ఉన్నానని చేతులు దులుపుకున్న జమ్మికుంట పట్టణ ఏ.ఈ .





**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట** మండల రిపోర్ట్ ను కాల్ చేసి బెదిరించిన అసిస్టెంట్ లైన్మన్.పూర్తి ఆధారాలు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్న పలువురు సామాజిక కార్యకర్తలు . జమ్మికుంట పట్టణంలో గల కరెంట్ ఆఫీసర్లు గా అని చేస్తున్న ముగ్గురు వ్యక్తులు డ్యూటీలో ఉండి కూడా ఆ సంబంధిత విధులను చెయ్యకుండా జమ్మికుంట నుండి కొరపల్లికి వెళ్ళే మార్గ మధ్యలో గల ఒక బెల్ట్ షాప్ లో కూర్చొని మద్యం త్రాగడం ఆశ్చర్యకరంగా ఉంది. ఈ విషయం పై స్థానిక విద్యుత్ కార్యాలయానికి సామాన్యుడి అస్త్రం జమ్మికుంట మండల రిపోర్ట్ మరియు సామజిక కార్యకర్తలు సమాచారం కోసం వెళ్లి అక్కడ ఉన్న సిబ్బంది అడుగగా ఈ రోజు పరమేష్ , గంగాధర్ , రాజబాబు లు ఆన్ డ్యూటీ లోనే ఉన్నారు అని చెప్పడం జరిగింది . కావున ఒక పక్క డ్యూటీ హాజరు వేసుకొని డ్యూటీ చెయ్యకుండా మద్యం త్రాగుతూ ప్రభుత్వం నుండి వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న వీరి పంపిన వెంటనే జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని తెలిపారు . విద్యుత్ శాఖ అధికారుల సేవలు అంటేనే ప్రాణాలతో చెలగాటం ఆడటం అని అందరికి తెల్సు అలంటి శాఖలో ఈలాంటి జల్సారాయుళ్ల , మద్యం మత్తులో ఉంటే జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే భాద్యులు ఎవరు . మల్లా ఇలాంటి వారివల్ల అమాయకుల ప్రాణాలు గాలిలో కలువడమే కదా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే వీరిపైనా చేర్యాలు తీసుకొని ఇలాంటివారిని సస్పెండ్ లు కాకుండా శాశ్వతంగా విధులనుంచి తొలగించాలని పట్టాన వాసులు కోరుకుంటున్నారు .

# పదవి విరమణ పొందిన నారాయణ రావు కి సన్మాన కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :**
తేది.31.10.2025న, శుక్రవారం నాడు సింగరేణి కాలరీస్, మణుగూరు ఏరియాలో సివిల్ విభాగంలో దీర్ఘకాలం అసాధారణ సేవలందించిన ట్రెసర్ ఈ. నారాయణ రావు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గాం రామచందర్ స్వయంగా ఈ. నారాయణ రావు ని సన్మానించి, సివిల్ విభాగంలో చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ. నారాయణ రావు సుమారు 38 సంవత్సరాలు సంస్థకు సేవలు అందించి సివిల్ డిపార్ట్మెంట్ యందు విధులు నిర్వహిస్తు నేడు ట్రెసర్ గ్రేడ్-ఏ గా పదవి విరమణ పొందుతున్నారు. ఈ. నారాయణ రావు కి సర్వీస్ ఆద్యంతం ఎలాంటి రిమార్క్ లేకపోవడం ఆయన యొక్క ప్రత్యేకత. తాను నిర్వహించిన విధుల పట్ల ఎంతో నిబద్ధత చూపుతూ, వృత్తికి న్యాయం చేశారు. వ్యక్తిగతంగాను, విధి నిర్వాహణలోను ఎంతో సౌమ్యులుగా, ఆత్మీయులుగా పేరు పొందిన ఈ. నారాయణ రావు శేష జీవితం సంపూర్ణంగా, సుఖమయంగా కొనసాగాలని అందుకు భగవంతుడు ఆయన కి ఆరోగ్యం, ధీర్ఘాయుషు ప్రసాదించాలని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఈ సందర్భంగా ఈ. నారాయణ రావు దంపతులను పుష్పగుచ్చాలతో, శాలువాలతో, స్మారక చిహ్నాలతో సన్మానించారు. సన్మానగ్రహీతలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, సింగరేణిలో సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేసిన అనుభవం తమ జీవితంలో గర్వకారణమని, సంస్థ యొక్క సహకారం వారి విజయాలకు బాటలు వేసిందని అన్నారు. అనంతరం ఆయా డిపార్ట్మెంట్ల అధికారులు, జిఎం కార్యాలయ వివిధ విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్, ఇతర ఉద్యోగులు, ఈ. నారాయణ రావు కుటుంబ సభ్యులు, తదితరులు దంపతులను పూల మాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎం. శ్రీనివాస చారి, ఏరియా రక్షణ అధికారి డి. వెంకట రామ రావు, డిజిఎం (పర్సనల్)




ఎస్. రమేశ్, హెచ్డి(క్వాలిటీ) నాగ రమేశ్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్, డివై.ఎస్ఈ (సివిల్) డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్, ఇతర అధికారులు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, శ్రీ వి. రామేశ్వర రావు, ఇతర అధికారులు, జీఎం (పిఏ) రాంబాబు, జిఎం కార్యాలయ మినిస్ట్రియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణ కై ఉద్యమించండి

**సీఐటీయూ మణుగూరు మండల మహాసభలో కులగ్గాని బ్రహ్మాచారి జిల్లా అధ్యక్షుడు**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సీఐటీయూ మణుగూరు మండల 4వ మహాసభ శ్రామిక భవన్ కామ్రేడ్ పల్లపు నాగేశ్వరరావు, రంగా అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథి కామ్రేడ్ కే. బ్రహ్మాచారి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో కార్మికులు రోజురోజుకు పెరిగిపోతున్నారని వారి సమస్యలు పరిష్కారానికై పనిచేయాలని కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొస్తూ 8గంటల పని కాస్త 12గంటలు పని చేయాలని కార్మికుల మీద భారం వేస్తున్నారని 8గంటల పని విధానాన్ని కార్మికుల రక్తంలో నుంచి వచ్చిన చట్టాలని ఆ చట్టాన్ని తుంగలో తొక్కాలని 12గంటల పని బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని 10గంటల పని విధానాన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్నారని కార్మికుల శ్రమను దోసుకుంటున్నటువంటి బిజెపి కాంగ్రెస్ నాటకాలను కార్మిక లోకం అర్థం చేసుకోవాలని అన్నారు. మణుగూరు పట్టణంలో 17,18 తేదీలలో నాలుగో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని, దీనికి కార్మిక లోకం సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సత్రపల్లి సాంబశివరావు, సిఐటియూ సీనియర్ నాయకుడు నెల్లూరు నాగేశ్వరరావు, ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు మడి నరసింహారావు, అనంతరం సీఐటీయూ నూతన కమిటీని 17మందితో




ఎన్నుకున్నారని సీఐటీయూ మండల కన్వీనర్ గా కొడిశాల రాములు, మండల కమిటీ సభ్యులు గా ఉప్పుతల నరసింహారావు, నైనారపు నాగేశ్వరరావు, బండారు సారిక, పల్లపు నాగేశ్వరరావు, కాకా సరిత, సదానందం, కారం భీమయ్య, తదితరులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# డాక్టర్ బి,ఆర్,అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు..

**భారతదేశంలో సంస్థానాలను విలీనం చేసిన ఘనత సర్దార్ దే..**

**ప్రిన్సిపాల్ పోలె ఆంజనేయులు..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పోలే ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయ్ 1875, అక్టోబరు 31న గుజరాత్ లోని నాడియార్‌లో జన్మించారు అని ఇతను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుంది అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని స్మరిస్తూ వారి అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో దాగేటి మల్లేష్ యాదవ్ గొర్రెల కాపరి మృతి,



**సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి :** గొర్రెల కాపరి దాగేటి మల్లేష్ యాదవ్ తండ్రి పోశాలు విద్యుత్ షాక్ తో మృతి చెందారు, పెద్దపెల్లి జిల్లా యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ తెలిపిన వివరాలు ప్రకారం, గ్రామం గౌరీ రెడ్డి పేట మండలం పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి చెందిన గొర్రెలే జీవనాధార్య బ్రతుకుతూ కుటుంబాన్ని సాదుకుంటున్న మల్లేశం ఈరోజు అక్రమ కరెంటును వినియోగిస్తున్న గౌరెడ్డిపేట ఇటుక బట్టి యజమానులు కరెంటు వైర్లను నిర్లక్ష్యంగా భూమిపైనే నుండి బట్టీలకు సరఫరా కొనసాగిస్తున్నారు విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతూ జీవాల ప్రాణాలను మనుషుల పాలన బలితీసుకుంటున్నారు ఇట్టి అంశంపై జిల్లా యాదవ సంఘం జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం పెద్ద ఎత్తున స్పందించాలని దీని యెడల తీవ్రమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఈరోజు ఒక గొర్రె ఒక మనిషి ప్రాణమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అందరూ స్పందించాలని కోరిన మారం తిరుపతి యాదవ్,

# ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ ఏఐటీయూసీ ధ్యేయం

**బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై. రాంగోపాల్**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు పివి కాలనీ కేఎల్ మహేంద్ర భవన్ వద్ద 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఆనాడు కార్మిక వర్గం అంతా ఏకమై 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో లాలా లజపతి రాయ్, ఎంఎన్ జోషి నాయకత్వంలో మొదటి ఏఐటీయూసీ మహాసభ జరిగిందని అన్నారు. దేశ స్వాతంత్రం, కార్మికుల హక్కుల కొరకు ఆనాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి దేశ కార్మిక వర్గానికి పని గంటల విధానం, వేతన ఒప్పందం, రక్షణ, ఇన్సూరెన్స్, ప్రొఫ్, గ్రాడ్యుటి, ప్రమాద బీమా పథకం, పెన్షన్ స్కీం ఇలా అనేక హక్కులు పోరాడి సాధించుకున్న చరిత్ర ఏఐటియుసి ది అని అన్నారు. సుదీర్ఘ పోరాటాల చరిత్ర గల ఏఐటీయూసీ లో పనిచేయడం గర్వకారణం అని అన్నారు. సింగరేణిలో ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక హక్కులు కార్మిక వర్గం పోరాడి సాధించుకుందని అన్నారు. సింగరేణిలో ఏఐటీయూసీ సాధించి పెట్టిన బోనస్ చట్టం దేశవ్యాప్తంగా కార్మికులకు అందరికీ వర్తించిందని అన్నారు. లాభాలలో వాటా దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని హక్కును ఏఐటీయూసీ సాధించిందని అన్నారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు చట్టాలుగా చేయాలని చుస్తుందని దీని రద్దుకై కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ రక్షణకు కార్మికుల హక్కుల ఏఐటీయూసీ ద్యేయం అని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ ఎంవి రాంనర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆఫీస్ బేరర్ లు ఆవుల నాగరాజు, ఆధర్ల సురేందర్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్, పిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, సాయి ప్రకాష్ చారి, సీనియర్ కార్యకర్తలు మన్నెం యోహాన్, ఇమాముద్దీన్, ఆకులపల్లి చంద్రశేఖర్, కోటేశ్వరరావు, సురేష్, సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీక - సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ స్ఫూర్తిదాయకులు

జి.ఎం దుర్గం రామచందర్

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** తేదీ: 31.10.2025, శుక్రవారం నాడు సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ముందుగా సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ఆయన అన్నారు. భారతదేశాన్ని ఐక్యంగా నిలిపేందుకు అశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్. ఆయన దూరదృష్టి, దౌత్యనైపుణ్యం, ధైర్యం వల్లే అప్పట్లో 550కుపైగా సంస్థానాలు దేశంలో విలీనం అయ్యాయి. అందుకే ఆయనను ఉక్కు మనిషిగా స్మరిస్తాం, అని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్ ఉద్యోగులను ఉద్దేశించి ఈ రోజు జరుపుకుంటున్న ఏక్తా దివస్ మనందరికీ ఐక్యతా స్ఫూర్తి కలిగించే రోజు. ప్రతి సింగరేణి ఉద్యోగి దేశ సమైక్యతకు, అభివృద్ధికి కట్టుబడి ఉండాలి. మనందరం ఐక్యతా మంత్రంతో ముందుకు సాగితేనే నిజమైన దేశాభిమానం సార్ధకం అవుతుంది అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏరియాలోని అన్ని గనులు, విభాగాలు మరియు జిఎం కార్యాలయంలో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించబడింది.



ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేశ్, పర్చేస్ హెచ్ఓడి ఎస్. ప్రవీణ్ కుమార్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ బి. మధన్ నాయక్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారులు వి. రామేశ్వర రావు గారు, సింగు శ్రీనివాస్, సీనియర్ అకౌంట్స్ అధికారులు సంధ్య రాణి, మహేశ్, డివై. ఎస్ఈ (సివిల్) డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్, పిఏ టు జిఎం ఆర్. రాంబాబు, ఇతర అధికారులు, జిఎం కార్యాయాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ లో బొబ్బ నవతా రెడ్డి చేరికకు సన్నాహాలు

- నవంబర్ 2న కే టి ఆర్ సమక్షంలో చేరిక

**సామాన్యుడి అస్త్రం, చందానగర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ విద్యా నగర్ కాలనీ లో శేరిలింగంపల్లి బీ.ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయటంజరిగినది,బొబ్బ నవత రెడ్డి నవంబర్ 2 వ తేదీనాడు బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా నాయకులు,కార్యకర్తలు అందరూ సంఘీభావం తెలపడం జరిగినది.బొబ్బ నవత రెడ్డి చేరికతో పార్టీ బలోపేతం అవుతుందని ,రాబోయే కాలం లో శేరిలింగంపల్లి లో బీ.ఆర్. ఎస్ పార్టీ జెండా ఎగరేస్తాం అని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగినది.నవంబర్ 2 వ తేదీ ఉదయం 11.00 గంటలకు బీ.ఆర్.ఎస్ భవన్ లో కే. టీ ఆర్ గారి ఆధ్వర్యంలో జాయినింగ్ కార్యక్రమం ఉంటుందని,కావున బీ.ఆర్. ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం



జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి,కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి,మల్లికార్జున్ శర్మ,పురుషోత్తం యాదవ్,పరినంది శ్రీకాంత్, మల్ల రెడ్డి,సంగారెడ్డి,శ్రీకాంత్,వెంకట్ రెడ్డి,ప్రకాష్,రాజన్న, రమేష్, రామకృష్ణ గౌడ్,అల్లావుద్దీన్,శ్రీనివాస్ గౌడ్,భిక్షపతి, సలీం,గౌస్,చందర్ రావు, అనంత రెడ్డి,సంతోష్,ప్రమోద్,గిరి,అఫ్సర్,చిన్న,రామకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు ఆసరా

: ఎమ్మెల్యే గాంధీ

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** అంజయ్య నగర్‌లో బాధిత కుటుంబానికి చెక్కు అందజేత శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీకి చెందిన సుజాత అనే మహిళ అత్యవసర వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయగా, ప్రభుత్వం నుంచి రూ.2,70,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎంఎస్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే గాంధీ స్వయంగా బాధిత కుటుంబానికి అందజేశారు. పేదలకు ప్రాణాధారంగా సీఎం రిలీఫ్ ఫండ్: ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం, విద్య, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి పేద కుటుంబాలకు ప్రాణాధారంగా మారింది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు ఒక కుటుంబానికి కొత్త ఊపిరినిస్తుంది,



అని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేద మనిషికి అండగా నిలుస్తుందన్నారు. వైద్య చికిత్సకు అవసరమైన నిధులు లేని కుటుంబాలకు సీఎం సహాయ నిధి నిజమైన ఆశగా మారిందని అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా ఈ నిధికి దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, బ్రిక్ శ్రీనివాస్, గోపాల్, లింగం, సత్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో సమస్యలపై పర్యటన పరిష్కారానికి హామీ ఇచ్చిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

- స్టాలిన్ నగర్‌లో డ్రైనేజీ, మంజీరా నీటి వసతుల మెరుగుదలపై చర్యలు

**సామాన్యుడి అస్త్రం, మియాపూర్ :** డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. కాలనీలో తలెత్తిన పలు అభివృద్ధి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వెంటనే పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి కాలనీ గల్లీలు తిరిగి, మురుగు నీటి సమస్యలు, రోడ్లు, తాగునీటి సరఫరా వంటి అంశాలను సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రాధాన్యం: పర్యటన అనంతరం మాట్లాడిన కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ “స్టాలిన్ నగర్ కాలనీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించాం. మిగతావి కూడా త్వరలోనే పరిష్కరించడానికి చర్యలు చేపడతాం.”అతను మరోమారు స్పష్టం చేశారు, స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీ అభివృద్ధి పనులు విడతల వారీగా పూర్తవుతాయని. కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: కార్పొరేటర్ శ్రీకాంత్



మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ, మంజీరా నీటి వసతులు మెరుగుపరచడంపై దృష్టి సారించామని తెలిపారు. ప్రజల సహకారంతో ప్రతి గల్లీ, ప్రతి ఇంటికి ప్రాథమిక సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ నాయక్, స్టాలిన్ నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, స్థానిక నాయకులు హనుమంత్ రావు, మోహిన్, నరేష్, శ్యామల, రఘు, శ్రీను, నర్సప్ప, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

శ్రీ విద్యాభ్యాస పాఠశాలకు క్వింటా బియ్యం, పండ్లు, బిస్కెట్స్ పంపిణీ



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ (వి ఎస్ ఎఫ్) ఇరవై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఇరవై మూడవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాజకీయాలకతీతంగా సెక్యూరిటీ గార్డులు అందరూ శుక్రవారం నాడు మూడు షిఫ్ట్ లలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆయన చేతులమీదుగా కేక్ కటింగ్, సామాజిక సేవా కార్యక్రమాలు జరుపుకున్నారు. సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాల వెలుగు) పాఠశాలకు క్వింటా బియ్యం, పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు. విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ వ్యవస్థాపకులు యస్డి. నాసర్ పాషా విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు పివి కాలనీలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో నాటి జిఎం జెవి. దత్తాత్రేయలు సహకారంతో, వియస్ఆర్ మూర్తి ప్రోత్సాహంతో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ బానయ్య అండదండలతో నాటి ప్రముఖ జర్నలిస్టులు గణాశంకర పూజారి, బైరి శ్రీనివాస్, పివి రావు ల సలహాలు సూచనలతో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో తను మరియు సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సామాజిక కార్యకర్త జే.నాగమల్లేశ్వరరావుల ప్రత్యేక కృషితో విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రారంభించామని నాటి సింగరేణి కార్మికుల సంపూర్ణ అక్షరాస్యత కోసం సింగరేణి ప్రతిష్టాత్మక కార్యక్రమం వివిధ గనులు డిపార్ట్మెంట్లలో జరిగిన “చదువుకుందాం రండి” కార్యక్రమంతో తమ ప్రత్యేకతను చాటుకున్న సందర్భంగా సింగరేణి యాజమాన్యం తొలి విడతగా ఈ ఉపాధి ఉన్నతికి తొలి అడుగు కావాలని ఆకాంక్షిస్తూ పాతికమందికి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా ఉపాధి కల్పించారని అలా సామాజిక సేవ ఉపాధి లక్ష్యంగా ప్రారంభమైన సంస్థ నేడు రోజుకి నూట ముప్పయి మస్టర్లకు గాను నూట తొంభై మంది వరకు సింగరేణి కార్మికుల పిల్లలు స్థానికులు సింగరేణి భూ నిర్వాసితులు ఉపాధి పొందుతూ సింగరేణి ఆస్తుల రక్షణే లక్ష్యంగా సంస్థకు సేవలు అందిస్తున్నారని దొంగతనాల నివారణలో సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ పలువురి ప్రశంసలు కూడా అందుకున్నారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సంస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొందని నాటి సీఎండి ఎస్. నరసింహారావు నుండి నేటి బలరాం వరకు నాటి మణుగూరు ఏరియా జిఎం దత్తాత్రేయలు నుండి నేటి దుర్గం రామచందర్ వరకు సెక్యూరిటీ అధికారులు కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బందితో సహా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను తమ కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తారని ఆయన అన్నారు. అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని వివాదాలకు దూరంగా సెక్యూరిటీ గార్డులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, సమస్యలను సామరస్య ధోరణితో పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గార్డులు వ్యవస్థాపకులు నాసర్ పాషా కు శాలువా కప్పి, పూల మొక్క, మిఠాయి పొట్లం చేతికి అందించి ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా సింగరేణి మాజీ డైరెక్టర్ జేవి. దత్తాత్రేయులు, సింగరేణి సేవా సమితి మాజీ అధికారి వియస్ఆర్ మూర్తి, నాగమల్లేశ్వరరావు సభ్యులకు చరవాణిలో శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు వి. శ్రీనివాస్ పుట్టినరోజు కూడా అక్టోబర్ 31వ తేదీ కావటంతో ఆయన కూడా పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ కే. రాజనర్సు, జమేదార్లు బి. శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, పర్మినెంట్ గార్డులు రాజు, యం.కిరణ్ ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు రామ్ అవతార్, డి. సుధాకర్, షేక్ రబ్బాని, గార్డులు పి. సుధీర్, జే. నరసింహారావు, వి. శ్రీనివాస్, గఫార్, సతీష్ బాబు, నయీమ్ పాషా, రాజేందర్, ఎండి. యాకూబ్ పాషా, అల్లా బక్షు, డీవి. రంగారెడ్డి, ఎం. రాజనర్సు, ఎం. విశ్వేశ్వర రావు, ఎన్. వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, సంజీవరెడ్డి, కే. రవి, జె.కోటేశ్వరరావు, రామ్మూర్తి, బి. శ్రీనివాస్, వెంకటస్వామి, కెఆర్కె రాజు, ప్రవీణ్, రాజేందర్, వీ. రవి, పివి. శ్రీనివాస్, శ్రీ విద్యాభ్యాస నిర్వాహకులు బి. జగన్మోహన్ రెడ్డి, కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి



**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో షేక్‌పేట్ డివిజన్‌లోని ఓయూ కాలనీ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్,శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ డివిజన్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసా నిచ్చిన పార్టీ బీజేపీ అయితే, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ, 1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి శ్రీ లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, అనిల్ గౌడ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, నరసింహరాజు, వరలక్ష్మి, ధీరజ్, అన్సారీ, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, బబ్లూ సింగ్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్ , స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిండిని బట్టే నడక..



మనం రోజూ తినే వివిధ రకాల ఆహారాలలో ఉండే కేలరీలను ఖర్చు చేయడానికి ఎంతసేపు నడవాలి అనే విషయం చాలా మందికి తెలియదు. ఒక గంటకు 5 కి.మీ. వేగంతో నడిస్తే నిమిషానికి 4-7 కేలరీలు ఖర్చవుతాయి. ముఖ్యంగా రెండు సమోసాలలో ఉండే కేలరీలను కరిగించడానికి ఏకంగా 135 నిమిషాలు నడవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం తీసుకునే ప్రతి ఆహారం జీర్ణం కావడానికి లేదా దానిలోని కేలరీలను కరిగించడానికి కొంత సమయం పడుతుంది. ఈ విషయంలో పోషకాహార నిపుణులు మనం తినే వివిధ రకాల ఆహారాలలో ఉండే కేలరీలను ఖర్చు చేయడానికి ఎంతసేపు నడవాలనే దాని గురించి వివరణాత్మక సమాచారాన్ని అందించారు. మీ వేగం, శరీర బరువును బట్టి.. గంటకు 5 కి.మీ. వేగంతో నడవడం వల్ల నిమిషానికి 4-7 కిలో కేలరీలు ఖర్చవుతాయి. ఉదాహరణకు.. మీరు 400 కేలరీల భోజనం తింటే, ఆ కేలరీలను బర్న్ చేయడానికి దాదాపు 60-90 నిమిషాల నడక అవసరం అవుతుంది. బియ్యం..చపాతీ.. పరోటా.. బిర్యానీ: రోజువారీ ఆహారంలో తీసుకునే ప్రధాన వంటకాలైన అన్నం, చపాతీల విషయానికి వస్తే.. అన్నంలో ఉండే కేలరీలను జీర్ణం చేసుకోవడానికి 53 నిమిషాలు నడవాలి. అదేవిధంగా మూడు చపాతీలలో ఉండే కేలరీలను బర్న్ చేయడానికి 70 నిమిషాల నడక అవసరం. ఆరోగ్యకరమైన చిరుతిండిగా భావించే రెండు గోధుమ పరాటా తింటే 70 నిమిషాలు నడవాల్సి వస్తుంది. ఇక చాలా మంది ఇష్టపడే చికెన్ బిర్యానీలో దాదాపు 420 కేలరీలు ఉంటాయి. వీటిని బర్న్ చేయడానికి సుమారు 80-90 నిమిషాల నడక అవసరం అవుతుంది. స్నాక్స్ - ఫాస్ట్ ఫుడ్స్.. సమోసా.. పూరీ.. బర్గర్: నోరూరించే స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్స్ విషయంలో కేలరీల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు.. రెండు సమోసాలలో ఏకంగా 522 కేలరీలు ఉంటాయి. వీటిని కరిగించడానికి సుమారు 135 నిమిషాలు నడవాల్సి వస్తుంది. రుచికరమైన ఆలూ పూరీలో 444 కేలరీలు ఉంటాయి. వీటిని బర్న్ చేయడానికి 85 నిమిషాల నడక అవసరం. ఒక బర్గర్‌లో ఉండే కేలరీలను ఖర్చు చేయడానికి 75 నిమిషాలు నడవాలి. అయితే తేలికైనదిగా భావించే శాండ్‌విచ్‌లో ఉండే కేలరీలను కరిగించడానికి 53 నిమిషాలు నడవాలి. ఫ్రెంచ్ ఫ్రైస్‌లో ఉండే కేలరీలను బర్న్ చేయడానికి ఒక గంట పాటు నడవాల్సి వస్తుంది. దహీ చాట్.. నూడుల్స్: సాధారణంగా ఆరోగ్యకరమైనదిగా భావించే దహీ చాట్‌లో దాదాపు 450 కేలరీలు ఉంటాయి. వీటిని జీర్ణం చేసుకోవడానికి ఏకంగా 115 నిమిషాలు నడవాల్సి వస్తుంది. అదేవిధంగా తక్కువ సమయంలో తినే ఇన్‌స్టంట్ నూడుల్స్‌లో 400 కేలరీలు ఉంటాయి. వీటిని బర్న్ చేయడానికి 80 నిమిషాల నడక అవసరం. కాబట్టి మనం ఇష్టంగా తీసుకునే ప్రతి ఆహారంలో ఉండే కేలరీలపై అవగాహన కలిగి ఉండటం, వాటిని బర్న్ చేయడానికి సరైన మొత్తంలో వ్యాయామం చేయడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని నిపుణులు సూచిస్తున్నారు.

# వీటిని తిన్నారంటే ఎముకలు నుజ్జు కావడం ఖాయం!



కాల్షియం.. ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. కాల్షియం శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇది ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. ముఖ్యంగా శీతల పానీయాలను నేటి కాలంలో చిన్నా పెద్దా అందరూ ఇష్టపడతారు. అయితే ఇవి తాగడం వల్ల ఒంట్లో కాల్షియం లోపానికి కారణమవుతాయి. ఈ పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను నిరోధిస్తుంది. దీని కారణంగా ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. కాబట్టి శీతల పానీయాలు తాగడం తగ్గించాలి. ఎర్ర మాంసం (మేక మటన్), ప్రాసెస్ చేసిన మాంసం (ఉదా. సాసేజ్, బేకన్, హాట్ డాగ్స్) తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్యలు వస్తాయి. ఇది ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ పదార్థం శరీరంలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది. కేకులు, క్యాండీలు, కుకీలు వంటి తీపి, ప్రాసెస్ చేసిన బేకరీ ఆహారాల్లో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను కలిగిస్తాయి. అవి ఎముకలను బలహీనపరుస్తాయి. అందుకే తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి. టీలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. మీరు ఎక్కువగా టీ తాగితే మీ ఎముకల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. టీ లేదా కాఫీ అధికంగా తీసుకోవడం వల్ల ఎముకల నుంచి కాల్షియం తగ్గుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. కాబట్టి టీ, కాఫీ తాగడం తగ్గించి, నీళ్లు, ఇతర కాల్షియం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. ఇది మీ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది పెళుసు ఎముకలకు కారణమవుతుంది. ఎముక పగుళ్ల రేటు పెరుగుతుంది. మీకు బలమైన ఎముకలు కావాలంటే మద్యం సేవించడం వెంటనే మానేయాలి. సమోసాలు, వేయించిన చికెన్, బజ్జీ వంటి నూనె పదార్థాలు రుచికి భలేగా ఉంటాయి. వీటిల్లోని కొవ్వు , అసమతుల్య కొవ్వులు శరీరంలో వాపుకు కారణమవుతాయి. దీనివల్ల శరీరంలో కాల్షియం శోషణ తగ్గుతుంది. ఎముకలు బలహీనపడతాయి. ఈ ఆహారాల వినియోగాన్ని కనిష్టంగా తగ్గించాలి. బదులుగా తేలికపాటి ఆహారం తీసుకోవాలి. తద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# లివర్‌ను కడిగిన ముత్యంలా మార్చే ఆయుర్వేద చిట్కా..



సమయం ఏదైనా అవకాశం దొరికినప్పుడల్లా చాలా మంది తినేందుకు ఆసక్తి చూపే పండ్లు.. అరటిపండ్లు. ఈ పండు కడుపు నింపుతుంది. పైగా పోషకమైనది. కానీ అరటిపండ్లతో పాటు వంటగదిలో ఉండే మరో మసాలా దినుసు కలిపి తినడం ద్వారా కాలేయ వ్యాధులను తరిమి కొట్టవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నేచర్ మ్యాగజైన్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం.. అరటిపండ్లు, మిరియాలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి భలేగా పనిచేస్తాయని వెల్లడించింది. దీనిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా కొవ్వు కాలేయ సమస్యలతో బాధపడేవారికి ఇది అద్భుత సంజీవని. ఈ సమస్యలతో బాధపడేవారు క్రమం తప్పకుండా అరటిపండ్లను మిరియాలతో కలిపి తీసుకోవడం వల్ల సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఫ్యాటీ లివర్ అనేది ప్రాథమికంగా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్. మద్యం తాగని వారిలోనూ ఈ రకమైన సమస్య పెరుగుతోంది. ఇటీవల, ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన సర్వే ప్రకారం మన దేశంలో 38.6 శాతం మందికి ఈ రకమైన ఫ్యాటీ లివర్ సమస్య ఉందని తేలింది. వృద్ధులతోపాటు యువకులు కూడా ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. చాలా మందికి ఫ్యాటీ లివర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతున్నట్లు వైద్యులు సైతం చెబుతున్నారు. చాలా మంది సకాలంలో ఈ వ్యాధి గుర్తించడం లేదు. అరటిపండ్లలో విటమిన్ దీ6, విటమిన్ సి, డోపమైన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవన్నీ కాలేయంలో పేరుకుపోయిన హానికరమైన పదార్థాలను తొలగిస్తాయి. అంతే కాదు అరటిపండ్లలోని స్టార్చ్ కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. అరటిపండ్లలోని కరిగే ఫైబర్ పెక్టిన్ పేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. మిరియాలతో కలిపినప్పుడు అరటిపండ్ల ఈ లక్షణాలు మూడు రెట్లు పెరుగుతాయి. మిరియాలలో పైపెరిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలోని అన్ని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయానికి చేరినప్పుడు కణాలను ఉత్తేజపరుస్తుంది. కాబట్టి అరటిపండ్లతో మిరియాలను కలిపి తినడం వల్ల కాలేయంలోని ప్రతి భాగం శుభ్రం అవుతుంది. అయితే రక్తంలో చక్కెర లేదా అల్సర్ సమస్యలతో బాధపడేవారు దీనిని తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# స్లిమ్‌గా మార్చే సూపర్‌ఫుడ్స్




ఈ మధ్య కాలంలో చాలా మంది స్లిమ్‌గా, అందంగా కనిపించాలని ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారు. బరువు తగ్గేందుకు జిమ్‌కు వెళ్లడం డైట్స్ ఫాలో అవ్వడం చేస్తున్నారు. మరికొందరూ హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ బరువు తగ్గేందుకు రకరకాల ట్రీట్‌మెంట్స్ తీసుకుంటున్నారు. కానీ చాలా మంది వీటి నుంచి పూర్తి పరిష్కారం పొందలేకపోతున్నారు. అయితే మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మీరు సులభంగా బరువుతగ్గవచని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాలీఫ్లవర్: బరువు తగ్గాలనుకునే వారికి కాలీఫ్లవర్ ఒక అద్భుతమైన ఆహారం. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందువల్ల, దీనిని అన్నానికి బదులుగా తినవచ్చు. 100 గ్రాముల కాలీఫ్లవర్‌లో దాదాపు 25 గ్రాముల కేలరీలు ఉంటాయి. దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు త్వరగా బరువు తగ్గేందుకు ఇది తోడ్పడుతుంది. ఆపిల్స్: ఆపిల్స్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. 100 గ్రాముల ఆపిల్ లో దాదాపు 52 గ్రాముల కేలరీలు ఉంటాయి. అందువల్ల, ఇది ఆకలిని నియంత్రిస్తుంది అలాగే రోజంతా మీకు అవసరమైన శక్తిని అందిస్తుంది. పనీర్: పనీర్‌ను సోయా పాలతో తయారు చేస్తారు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ముఖ్యంగా కొవ్వు, కాల్షియం, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల టోఫులో దాదాపు 76 గ్రాముల కేలరీలు ఉంటాయి. ఇది కూడా మీ ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. డ్రై ఫ్రూట్స్: బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, బ్రెజిల్ నట్స్ , వేరుశెనగ వంటి గింజలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. డ్రై ఫ్రూట్స్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల గింజల్లో దాదాపు 550-600 కేలరీలు ఉంటాయి. అందువల్ల, బరువు తగ్గాలనుకునే వారికి అవి తగినంత పోషకాలు , శక్తిని అందిస్తాయి. బీన్స్, పప్పులు: బీన్స్ ,పప్పులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాలు. వీటిలో ముఖ్యంగా ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. 100 గ్రాముల బీన్స్, పప్పులు దాదాపు 333 కేలరీలు కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యంతో పాటు అవసరమైన మేర బరువు తగ్గడానికి ఉపయోగపడుతాయి.

# నెల పాటు పూర్తిగా అన్నం తినడం మానేస్తే..



మనలో చాలామందికి అన్నం తినందే రోజు గడవదు. రోజుకు మూడు పూటలూ అన్నం తినే వారు ఉన్నారు. కానీ చాలా మంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్నం తినకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అవును.. కొంతమంది రోజుకు ఒకసారి మాత్రమే అన్నం తింటారు. మనలో చాలామందికి అన్నం తినందే రోజు గడవదు. రోజుకు మూడు పూటలూ అన్నం తినే వారు ఉన్నారు. కానీ చాలా మంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్నం తినకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అవును.. కొంతమంది రోజుకు ఒకసారి మాత్రమే అన్నం తింటారు. మరికొందరు అసలు అన్నమే ముట్టుకోరు. కాబట్టి ఇలా అన్నం మానేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందా, ఇది నిజంగా ప్రయోజనకరంగా ఉంటుందా అని చాలా మందికి సందేహం రావచ్చు. మన శరీరానికి త్వరగా శక్తినిచ్చే ప్రధాన వనరులలో అన్నం ఒకటి. మీరు అకస్మాత్తుగా అన్నం తినడం మానేస్తే, మీ శరీరం ఈ మార్పుకు అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది. మొదటి కొన్ని రోజుల్లో, మీకు ఆకలి పెరగడం, బలహీనత లేదా కొద్దిగా చిరాకు అనిపించవచ్చు. అందువల్ల, అన్నం బదులుగా మిల్లెట్, బార్లీ, క్వినోవా, గుమ్మడి గింజలు వంటి ఇతర ధాన్యాలను మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. అన్నం కార్బోహైడ్రేట్లతో సమృద్ధిగా ఉంటుంది. సులభంగా జీర్ణమవుతుంది. మీరు అన్నం తినడం మానేస్తే, మీ శరీరానికి తక్కువ కేలరీలు లభిస్తాయి. ఫలితంగా ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు అన్నం తీసుకోవడం తగ్గించవచ్చు. తెల్ల బియ్యం త్వరగా జీర్ణమవుతాయి. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. మీరు ఒక నెల పాటు అన్నం తినడం మానేస్తే, మీ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. ఇది మధుమేహం ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కొంతమందికి అన్నం తిన్న తర్వాత ఉబ్బరం లేదా మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే మీరు అన్నం తినడం మానేస్తే, మీకు మొదట్లో కొంత కడుపు నొప్పి లేదా మలబద్ధకం అనిపించవచ్చు. అయితే మీరు ఎక్కువ పండ్లు, కూరగాయలు, ధాన్యాలు తింటే మీ జీర్ణక్రియ త్వరగా మెరుగుపడుతుంది. బియ్యంలో విటమిన్ బి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. మీరు ఎక్కువసేపు అన్నం తినకపోతే, మీకు ఈ విటమిన్ లోపం ఏర్పడవచ్చు. దీని వలన అలసట, మానసిక స్థితిలో మార్పులు సంభవించవచ్చు. మీరు అన్నం తినడం మానేస్తే, మీ శరీరానికి అవసరమైన విటమిన్ బి, ఇతర ముఖ్యమైన పోషకాలను ఇతర వనరుల నుంచి పొందవలసి ఉంటుంది. అలాగే ఆహారంలో ఆకు కూరలు, చిక్కుళ్ళు, గుడ్లు, పాలు వంటి ప్రత్యామ్నాయ ఆహారాలను చేర్చుకోవల్సి ఉంటుంది.

# రవితేజ స్టామినాకు అసలు పరీక్ష



రేపు సాయంత్రం నుంచి మాస్ జాతర ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్నాయి. రవితేజ సినిమా విడుదలవుతోందంటే ఓ రేంజ్ హడావిడి కనిపించాలి. కానీ ఇప్పటికైతే ఆ స్థాయి సౌండ్ సోషల్ మీడియాలో వినిపించడం లేదు. ఒక పక్క తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న తుఫాను, ఇంకోవైపు బాహుబలి ది ఎపిక్ రీ రిలీజ్ హంగామా వెరసి మాస్ రాజా మూవీ మీద పెద్ద ప్రభావమే చూపిస్తున్నాయి. హైదరాబాద్ లో అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే ఉన్నాయి కానీ మిగిలిన ప్రాంతాల్లో మాస్ జాతర హడావిడి ఆశించిన స్థాయిలో లేదు. ప్రమోషన్ల పరంగా టీమ్ చేసుకున్న ప్లానింగ్ మరీ గొప్ప ఫలితాలు ఇవ్వలేదన్నది వాస్తవం. ఒకరకంగా చెప్పాలంటే రవితేజ స్టామినాకి ఇది అగ్ని పరీక్షే. ఎందుకంటే చేసింది రెగ్యులర్ కమర్షియల్ ఎంటర్ టైనరే అయినా మాస్ జనాలు కన్విన్స్ అయ్యేలా కంటెంట్ ఉంటే ఈజీగా హిట్టు కొట్టొచ్చు. దానికి ధమాకానే మంచి ఉదాహరణ. ఆ సినిమాకు సంగీతం అందించిన భీమ్స్ ఇప్పుడీ మాస్ జాతరకు పని చేసినప్పటికీ ఆ స్థాయి వైరల్ సాంగ్స్ ఇవ్వలేకపోవడం మైనస్ గా నిలిచింది. ట్రైలర్ కొచ్చిన రెస్పాన్స్ కూడా జస్ట్ ఓకే అనిపించుకుంది తప్ప వావ్ కాదు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్వయంగా రవితేజనే గతంలో చిరాకు కలిగించాను, ఇది పక్కా హిట్టని హామీ ఇవ్వడం ఫ్యాన్స్ నమ్మకం పెరిగేలా చేసింది. ఇక అసలైన టైం వచ్చేసింది. రేపు సాయంత్రం ఆరు గంటల నుంచే మాస్ జాతర షోలు మొదలైపోతాయి. టాక్ చాలా కీలకం కానుంది. జస్ట్ యావరేజ్ అనిపించుకున్నా రికవరీ చేయడం రవితేజకు మంచి నీళ్లు తాగినంత ఈజీ. లేదా హిట్టు అనిపించుకుంటే కనీసం రెండు వారాలు మంచి ర్యాంపేజ్ ఉంటుంది.

# ‘తాండవం’ బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్



నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ‘అఖండ 2: తాండవం. ఈ సినిమా అఖండకు సీక్వెల్‌గా వస్తోంది.రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ‘అఖండ 2: తాండవం’ ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. లేటెస్ట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్‌ని తమన్ సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో రికార్డ్ చేశారు. కాగా ఇప్పుడు బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్ ని పరిచయం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ ‘అఖండ 2: తాండవం’ కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. ఇప్పటికే వచ్చిన అఖండ బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించగా అఖండ 2 బ్యాగ్రౌండ్ స్కోర్ పై అంచనాలు రెట్టింపవుతున్నాయి.

# ఏ.ఆర్ రెహమాన్ కన్సర్ట్‌లో పెద్ది అప్‌డేట్.. బుచ్చిబాబు పోస్ట్ వైరల్

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శ్రీలంకలో రొమాంటిక్ సాంగ్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు బుచ్చిబాబు సానా. ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ‘ది వండర్‌మెంట్ హైదరాబాద్’ మ్యూజిక్ కాన్సర్ట్‌లో ‘పెద్ది’ సినిమా ఫస్ట్ సింగిల్ విడుదల కాబోతుందని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలకు బలం చేకూరుస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు తాజాగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌లో నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగబోయే రెహమాన్ కన్సర్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న. ఆరోజు పెద్ది కూడా అప్‌డేట్ ఉండబోతుంది.. అప్పటివరకు వెయిట్ చేయడంటూ బుచ్చి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దీంతో పెద్ది ఫస్ట్ సింగిల్ కన్ఫర్మ్ అని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ కాంబినేషన్, ఏఆర్ రెహమాన్ సంగీతంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.



# రీఎంట్రీలో రిషభ్ పంత్ ఫెయిల్.. భారత్ ఆలౌట్

దాదాపు మూడు నెలల విరామం తర్వాత మైదానంలో అడుగుపెట్టిన టీమిండియా స్టార్ రిషభ్ పంత్ విఫలమయ్యాడు. సౌతాఫ్రికా–‘ఎ’ జట్టుతో భారత్–‘ఎ’ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఈ వికెట్ కీపర్ బ్యాటర్ పూర్తిగా నిరాశపరిచాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన పంత్.. 20 బంతులు ఎదుర్కొని రెండు ఫోర్ల సాయంతో కేవలం 17 పరుగులే చేసి నిష్క్రమించాడు. సౌతాఫ్రికా బౌలర్ ఒకులే సిలీ బౌలింగ్‌లో జుబేర్ హంజాకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈ మేరకు రీఎంట్రీలో రిషభ్ పంత్ ఇలా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. కాగా సౌతాఫ్రికాతో స్వదేశంలో టెస్టు సిరీస్‌కు ముందు భారత్ రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్టు సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా భారత్– ‘ఎ’– సౌతాఫ్రికా – ‘ఎ’ జట్ల మధ్య గురువారం బెంగళూరు వేదికగా తొలి అనధికారిక టెస్టు మొదలైంది.



**తొలిరోజు ఇలా**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగింది దక్షిణాఫ్రికా ‘ఎ’. భారత ఆఫ్ స్పిన్నర్ తనుశ్ కొటియాన్ (4/83) సత్తా చాటడంతో గురువారం తొలిరోజు ఆట ముగిసే సమయానికి 85.2 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. జోర్డాన్ హెర్మాన్ (141 బంతుల్లో 71బీ 8 ఫోర్లు), జుబేర్ హమ్జా (109 బంతుల్లో 66బీ 9 ఫోర్లు, 1 సిక్స్), రుబిన్ హెర్మాన్ (87 బంతుల్లో 54బీ 6 ఫోర్లు) హాఫ్ సెంచరీలతో రాణించారు.

**హెర్మాన్ బ్రదర్స్ అదుర్స్**

జోర్డాన్ హెర్మాన్, జుబేర్ హమ్జా రెండో వికెట్‌కు 132 పరుగులు జోడించడంతో దక్షిణాఫ్రికా ‘ఎ’ జట్టుకు మంచి ఆరంభం లభించగా... ఆ తర్వాత మన బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టారు. గుర్‌నూర్ బ్రార్ (1/45) బౌలింగ్‌లో ర్యాంప్ షాట్ ఆడేందుకు ప్రయత్నించిన హంజా కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కెప్టెన్ అకెర్‌మన్ (18) ఎక్కువసేపు నిలవలేకపోగా... మూన్‌స్వామి (5) విఫలమయ్యాడు. ఈ దశలో జోర్డాన్ హెర్మాన్ సోదరుడు రుబిన్ హెర్మాన్ హాఫ్ సెంచరీతో రాణించాడు. టియాన్ వాన్ వురెన్ (75 బంతుల్లో 46బీ 5 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. భారత ‘ఎ’ బౌలర్లలో తనుశ్ కొటియాన్ 4 వికెట్లు పడగొట్టగా... మానవ్ సుతార్ 2 వికెట్లు తీశాడు. ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్‌నూర్ బ్రార్ తలా ఒక వికెట్ ఖాతాలో వేసుకున్నారు.

**309 పరుగులకు ఆలౌట్**

ఇక శుక్రవారం నాటి రెండో రోజు ఆటను 299/9 ఓవర్‌నైట్ స్కోరుతో మొదలుపెట్టిన దక్షిణాఫ్రికా పది పరుగులు జోడించి ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో 91.2 ఓవర్లలో 309 పరుగులు సాధించింది.

**ఆయుశ్ మాత్రే హాఫ్ సెంచరీ**

అనంతరం తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన భారత్–‘ఎ’కు ఓపెనర్లు సాయి సుదర్శన్, ఆయుశ్ మాత్రే శుభారంభం అందించారు. ఆయుశ్ అర్ధ శతకం (65)తో మెరవగా.. సాయి 32 పరుగులు చేశాడు. వన్‌డౌన్‌లో దేవ్‌దత్ పడిక్కల్ (6), ఆ తర్వాతి స్థానాల్లో వచ్చిన రజత్ పాటిదార్ (19), రిషభ్ పంత్ (17) పూర్తిగా విఫలమయ్యారు. మిగతా వారిలో ఆయుశ్ బదోని 38 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఇక ఆల్‌రౌండర్ తనుశ్ కొటియాన్ 13 పరుగులు చేయగా.. మానవ్ సుతార్ 4, అన్షుల్ కాంబోజ్ 5 పరుగులకే పెవిలియన్ చేరారు. ఖలీల్ అహ్మద్ నాలుగు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పదో వికెట్‌గా వెనుదిరిగాడు.

**భారత్ ఆలౌట్.. స్కోరెంతంటే?**

ఫలితంగా భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 58 ఓవర్లు ఆడి 234 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో సౌతాఫ్రికా– ‘ఎ’ జట్టుకు 75 పరుగుల ఆధిక్యం లభించింది. సఫారీ బౌలర్లలో ప్రెనెలాన్ సుబ్రయేన్ ఐదు వికెట్లతో చెలరేగగా.. షెపో మొరేకి, ఒకులే సిలీ, టియాన్ వాన్ వారెన్ ఒక్కో వికెట్ తీశారు. లుతో సింపాలా రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

# గంభీర్ ప్రయోగం సక్సెస్.. టీమిండియా పరువు కాపాడిన హర్షిత్



టీమిండియా ఆల్‌రౌండర్ హర్షిత్ రానా మరోసారి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డేలో భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో రాణాను టీమ్ మెనేజ్‌మెంట్ ప్రమోట్ చేసింది. శివమ్ దూబే కంటే ముందు రాణా బ్యాటింగ్‌కు వచ్చాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రాణా కీలకమైన పరుగులు సాధించాడు. 49 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన భారత జట్టును రాణా.. అభిషేక్ శర్మతో కలిసి ఆదుకున్నాడు. తొలుత కాస్త ఇబ్బంది పడినప్పటికి క్రీజులో కదుర్కొన్నాక మాత్రం ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మార్కస్ స్టోయినిష్ బౌలింగ్‌లో రాణా బాదిన సిక్స్ మ్యాచ్ మొత్తానికి హైలెట్ అని చెప్పుకోవాలి. మొత్తంగా 33 బంతులు ఎదుర్కొన్న హర్షిత్.. 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడు బ్యాటింగ్ సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. గంభీర్ నమ్మకం నిజమే అంటూ నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. కాగా హర్షిత్ రాణాను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయడం పట్ల తీవ్ర విమర్శల వర్షం కురిసింది. గంభీర్ సపోర్ట్ అతడికి ఉందని, అందుకే వన్డే, టీ20లు రెండింటికి సెలక్ట్ చేశారని మాజీలు సైతం మండిపడ్డారు. అయితే వాళ్లందరికి గంభీర్ గట్టి కౌంటరిచ్చాడు. రాణాను మెరిట్ ఆధారంగా సెలక్ట్ చేశామని, అతడికి ఆల్‌రౌండ్ స్కిల్స్ ఉన్నాయని గౌతీ మద్దతుగా నిలిచాడు. ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో కూడా రాణా బంతితో బ్యాట్‌తో కూడా మెరిశాడు. ఇప్పుడు టీ20 సిరీస్‌లోనూ సత్తాచాటాడు.

**అభిషేక్ సూపర్ ఇన్నింగ్స్..**

ఇక ఈ మెల్‌బోర్న్ టీ20లో అభిషేక్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఓ వైపు క్రమం తప్పకుండా వికెట్లు పడతున్నప్పటికి అభిషేక్ మాత్రం తన విరోచిత పోరాటాన్ని కొనసాగించాడు. కేవలం 37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68 పరుగులు చేశాడు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకే ఆలౌటైంది. అభిషేక్‌తో పాటు కూడా రాణా కూడా కీలక నాక్ ఆడడంతో ఆ మాత్రం స్కోర్ అయినా భారత్ సాధించగల్గింది. వీరిద్దరూ మినహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్ మూడు వికెట్లు పడగొట్టగా..బార్ట్‌లెట్,నాథన్ ఎల్లీస్ తలా రెండు వికెట్లు సాధించారు.

## స్పోర్ట్స్

### అంత బరువైన బ్యాటా: జెమీమాను చూసి ధోనీ ఆశ్చర్యపడిన వేళ..




మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో సంచలన ఇన్నింగ్స్‌తో టీమ్‌ఇండియాను ఫైనల్‌కు చేర్చిన జెమీమా రోడ్రిగ్స్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఆమె పోరాటం అద్భుతం అంటూ దిగ్గజ క్రికెటర్లు మెచ్చుకుంటున్నారు. ఈ సమయంలో జెమీ కి సంబంధించి ఓ పాత వీడియో వైరల్ అవుతోంది. అందులో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తో జరిపిన సంభాషణను జెమీమా పంచుకుంది. ‘మీరు ఎప్పుడైనా ధోనీతో మాట్లాడారా? ఆయన ఎలా ఉంటారు?’ అని వ్యాఖ్యాత జెమీమాను అడిగారు. దీనికి ఆమె బదులిస్తూ.. “ఒకసారి ధోనీ సర్‌ను కలిశాను. అప్పుడు నా బ్యాట్ బరువెంత అని ఆయన అడిగారు. 1200 గ్రాములని చెప్పాను. నాకంటే బరువైన బ్యాట్ ఉపయోగిస్తున్నావే అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన ఎంతో ఒదిగి ఉండే వ్యక్తి. ఆయన చుట్టూ ఏదో ప్రత్యేక శక్తి ఉన్నట్లు అనిపిస్తుంది” అని తెలిపింది. “మరోసారి న్యూజిలాండ్‌లో మేమంతా డిన్నర్ చేస్తున్నప్పుడు ధోనీ అక్కడికి వచ్చారు. ఆ వెంటనే అక్కడి వాతావరణం అంతా మారిపోయింది. అప్పుడు కూడా ఆయన చాలా సింపుల్‌గా ఉన్నారు. ధోనీతో మాట్లాడుతుంటే కూడా చాలా కంఫర్టబుల్‌గా అనిపిస్తుంది” అని జెమీమా నాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ ప్రపంచకప్‌లో తొలి నాలుగు మ్యాచ్‌ల్లో రెండుసార్లు డకౌట్ అయిన జెమీమా.. మరో రెండు మ్యాచుల్లో చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేదు. దీంతో ఆమెను పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే న్యూజిలాండ్‌తో జరిగిన కీలక పోరుతో మళ్లీ జట్టులోకి వచ్చిన రోడ్రిగ్స్ 55 బంతుల్లో 76 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఇక సెమీస్‌లో భారీ శతకంతో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.